ప్రజా
# రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888

పాత్రికేయులు కావలెను
తెలంగాణ, ఆంధ్ర రాష్ట్ర వ్యాప్తంగా వెలువడుచున్న
ప్రజా రిపబ్లిక్
తెలుగు దినపత్రికలో తెలుగు రాష్ట్రాలలో బ్యూరోలు, జిల్లా స్టాపర్లు, నియోజకవర్గ మరియు మండల స్థాయి పాత్రికేయులు కావలెను.
ఆసక్తి గలవారు సంప్రదించండి
9948814188 9985876888

Published From Nandyal : Cerculated in Nandyal,Kurnool,Kadapa,tirupathi,Prakasam, Krishna,Guntur,Nellore and All Distircts

సంపుటి - 03 సంచిక -99 సోమవారం 27 జులై 2026

# వైసీపీ విధానాలను ఎండగట్టండి

**నేటి నుంచి ఇంటింటికీ టీడీపీ**

**ఆ పార్టీ విధ్వంసకర పద్ధతులను ప్రజలకు వివరించండి**

**నాడు ఓట్లేయాలని ఇంటింటికీ వెళ్లి కోరాం**

**నేడు హామీలను నెరవేరుస్తున్నామని చెబుదాం**

**ప్రజాప్రతినిధులు, పార్టీ యంత్రాంగమంతా పాల్గొనాలి**

**స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి**

**పార్టీ నేతలతో టెలికాన్ఫరెన్స్‌లో చంద్రబాబు పిలుపు**



**అమరావతి, జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :**
గొడ్డలి పార్టీ విధానాలు, తప్పుడు పద్ధతులను ప్రజల్లో ఎండగట్టాలని టీడీపీ శ్రేణులకు ముఖ్యమంత్రి చంద్రబాబు పిలుపునిచ్చారు. ఘోర ఓటమి చెందినా ఇప్పటికీ సమాజంలో చిచ్చు రాజేస్తోందని మండిపడ్డారు. గొడ్డలి పార్టీ విధ్వంసకర విధానాలను ప్రజలకు అర్థమయ్యేలా చెప్పాలన్నారు. ప్రజలతో నిత్యం మాట్లాడుతూ ఉంటే గొడ్డలి పార్టీ కుట్రలను బహిర్గతం చేయవచ్చన్నారు. నిరంతరం ప్రజల్లో ఉండడాన్ని బాధ్యతగా తీసుకోవాలని, ఇది అగ్రస్థాయి మొదలుకుని క్షేత్రస్థాయి నేతల వరకు వర్తిస్తుందని స్పష్టం చేశారు.

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ



**హైదరాబాద్,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) ::**కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్లకు ఘన నివాళులర్పించారు. ఈ మేరకు సోషల్ మీడియా వేదిక 'ఎక్స్'లో ప్రధాని మోడీ స్పందించారు. "కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా భారతదేశాన్ని రక్షించడంలో మన వీర సైనికులు చూపిన అసాధారణ ధైర్యసాహసాలకు, అంకితభావానికి దేశం యావత్తూ కృతజ్ఞతలు తెలుపుతోంది. అత్యంత క్లిష్ట పరిస్థితుల్లోనూ మిగతా2లో...

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం



**న్యూఢిల్లీ,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :** కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి ఆదివారం బాధ్యతలు స్వీకరించారు. నీట్ పేపర్ లీక్ కు వ్యతిరేకంగా 36 రోజులుగా విద్యార్థుల చేపట్టిన ఆందోళనల నేపథ్యంలో ధర్మేంద్ర ప్రధాన్ శనివారం కేంద్ర విద్యాశాఖ మంత్రి పదవికి రాజీనామా చేశారు. ఆయన రాజీనామా చేసిన కాసేపట్లోనే ప్రహ్లాద్ జోషికి ఈ శాఖను అప్పగించారు. ఆదివారం బాధ్యతలు మిగతా2లో...



# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

**హైదరాబాద్,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :** నగరంలోని ఏషియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ గ్యాస్ట్రోఎంటరాలజీ (ఏఐజి) ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ప్రముఖ నటుడు, హిందూపురం ఎంఎల్ఏ నందమూరి బాలకృష్ణను ఏపి సిఎం చంద్రబాబు ఆదివారం పరామర్శించారు. గత వారం సినిమా షూటింగ్‌లో గాయపడిన బాలకృష్ణకు మిగతా2లో...

## పరీక్షా విధానంలో సంస్కరణలకు..
# హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

**నందన్ నిలేకణి నేతృత్వంలో ఏర్పాటు.. ప్రధాని నరేంద్ర మోదీ ప్రకటన**

**టాస్క్‌ఫోర్స్‌లో ఇస్రో మాజీ చీఫ్ సోమనాథ్ సహా ఐదుగురు సభ్యులు**



**న్యూఢిల్లీజూలై 26:** పదేపదే ప్రశ్నపత్రాలు లీక్ అవుతుండడంపై విద్యార్థి లోకం గళమెత్తుతుండడంతో.. పరీక్షా విధానంలో సంస్కరణల దిశగా కేంద్రం కీలక ముందడుగు వేసింది. ఇన్ఫోసిస్ సహవ్యవస్థాపకుడు, ఆధార్ రూపకర్త నందన్ నిలేకణి నేతృత్వంలో ఈ అంశంపై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేసింది. ప్రధాని నరేంద్ర మోదీ ఆదివారం ఇన్‌స్టాగ్రామ్ వీడియో ద్వారా ఈ విషయాన్ని వెల్లడించారు. దేశ పరీక్షా వ్యవస్థను మరింత పారదర్శకంగా, విశ్వసనీయంగా, టెక్నాలజీ ఆధారిత వ్యవస్థగా మార్చడానికి తీసుకోవాల్సిన చర్యలను ఈ టాస్క్‌ఫోర్స్ సిఫారసు చేస్తుందని పేర్కొన్నారు.

## సర్ ఫారం తిరిగివ్వకుంటే
# ఓటు గల్లంతే!

**ఎన్యూమరేషన్ పత్రాల పూరింపులో ఇక్కట్లు**

**కొనసాగుతున్న డిజిటలైజేషన్ ప్రక్రియ**

**శాశ్వత వలస, మరణించిన వారి ఓట్ల తొలగింపు**

**ఆగస్టు 3లోగా పూర్తి చేసేందుకు ఈసీ కసరత్తు**



**హైదరాబాదజూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :**ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో మిగతా2లో...



## ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు
# గ్రీన్ సిగ్నల్

**రూ.2,278.14 కోట్లతో 2,009.23 ఎకరాల్లో ఏర్పాటు :**

**ఆర్అండ్‌బీ శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి**

**హైదరాబాద్,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :** ఉత్తర తెలంగాణకు గేమ్‌చేంజర్‌గా మారనున్న ఆదిలాబాద్ జాయింట్ యూజర్ ఎయిర్‌ఫీల్డ్‌కు రాష్ట్ర ప్రభుత్వం పరిపాలనా పరమైన అనుమతి ఇచ్చిందని రహదారులు, భవనాల శాఖ మంత్రి కోమటి రెడ్డి వెంకట్‌రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రూ.2,278.14 కోట్లతో నిర్మించనున్న ఎయిర్‌ఫీల్డ్‌కు అవసరమైన 2,009.23 ఎకరాల భూమిని సేకరించనున్నట్టు పేర్కొన్నారు. ఇందులో 1,609.23 ఎకరాలు భారత వైమానిక దళం (ఐఏఎఫ్) అవసరాల కోసం, 400 ఎకరాలు సివిల్ ఏవియేషన్ ఎన్‌క్లేవ్, ఎంఆర్ఓ కార్గో టెర్మినల్, హ్యాంగర్లు, భవిష్యత్ విస్తరణ అవసరాల కోసం కేటాయించనున్నట్టు మిగతా2లో...

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

## - జై జవాన్ - జై కిసాన్ -జై యువ అని నినదించండి

**● లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తి వయస్సు 21 ఏండ్లకు తగ్గించాలి ● తీర్మానాన్ని ఉభయ సభల్లో అమోదించి కేంద్రానికి పంపిస్తాం ● ఢిల్లీ ఉద్యమ బాధిత కుటుంబాలకు సాయం అందించాలి : జాతీయ మీడియాతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి**



**హైదరాబాద్,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) ::** యువశక్తే దేశ భవిష్యత్‌కు పునాదిగా నిలుస్తుందని, అందుకే 'జై జవాన్ - జై కిసాన్ - జై యువ' అని నినదించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పిలుపునిచ్చారు. దేశ భవిష్యత్ నిర్మాణంలో యువతను మరింత భాగస్వాములను చేయాల్సిన అవసరం ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అభిప్రాయపడ్డారు. శాసనసభ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తుల కనిష్ఠ వయోపరిమితి ని 25 ఏండ్ల నుంచి 21 ఏండ్లకు తగ్గించేలా రాజ్యాంగ సవరణ చేపట్టాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశా రు. జాతీయ మీడియా ప్రతినిధులు ఆదివారం హైద రాబాద్‌లో ఆయనను కలిసిన సందర్భంలో పలు విషయాల పై స్పందించారు. ప్రపంచ వ్యాప్తంగా వివిధ రంగాల్లో నాయకత్వ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తున్న యువతకు, అదేస్థాయిలో రాజకీయ వ్యవస్థలోనూ అవకాశాలు కల్పించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. ఇటీవల నిర్వహించిన సీబీఎస్ఈ, నీట్, నెట్ తదితర జాతీయ స్థాయి పరీక్షల

# దేశ భవిష్యత్‌కు యువశక్తే పునాది

(మొదటి పేజీ తరువాయి)

నిర్వహణలో తలెత్తిన సమస్యలపై ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. విద్యార్థులు, వారి కుటుంబాల ప్రయోజ నాలను దృష్టిలో ఉంచుకుని కేంద్ర ప్రభుత్వం తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ఆందోళనల సందర్భంగా నమోదైన కేసులను సమీక్షించడంతో పాటు నష్టపోయిన కుటుంబాలకు అవసరమైన సహాయం అందించాలని విజ్ఞప్తి చేశారు. నేటి యువత 21 ఏండ్ల వయస్సులోనే ఐఏఎస్, ఐపీఎస్ అధికారులుగా సేవలందిస్తోందని, స్థానిక సంస్థల్లో ప్రజాప్రతినిధులుగా బాధ్యతలు నిర్వహిస్తోందన్నారు. ప్రపంచస్థాయి సంస్థలకు సైతం నాయకత్వం వహిస్తోందని వెల్లడించారు. సాంకేతిక, పరిపాలనా, వ్యాపార రంగాల్లో తమ ప్రతిభను చాటుతున్న యువతకు చట్టసభల్లోనూ తగిన ప్రాతినిధ్యం కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కిచెప్పారు. 61వ రాజ్యాంగ సవరణ ద్వారా ఓటు హక్కు వయస్సును 21 నుంచి 18 ఏండ్లకు తగ్గించిన విషయాన్ని, 73వ, 74వ రాజ్యాంగ సవరణల ద్వారా స్థానిక సంస్థల ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 21 ఏండ్లకు సవరించిన విషయాన్ని సీఎం ప్రస్తావించారు. అదే స్ఫూర్తితో అసెంబ్లీ, లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 25 నుంచి 21 ఏండ్లకు, శాసనమండలి, రాజ్యసభ ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయస్సును 30 నుంచి 25 ఏండ్లకు తగ్గించాలని ప్రతిపాదించారు. ఈ అంశంపై సమగ్ర చర్చ నిర్వహించేందుకు ఆగస్టు నెలలో తెలంగాణ శాసనసభ, శాసనమండలి సంయుక్త సమావేశాన్ని నిర్వహించనున్నట్టు తెలిపారు. అన్ని రాజకీయ పక్షాల అభిప్రాయాలను స్వీకరించిన అనంతరం పోటీ వయోపరిమితి తగ్గింపును కోరుతూ అధికారిక తీర్మానాన్ని ఆమోదించి కేంద్ర ప్రభుత్వానికి పంపనున్నట్టు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. నియోజకవర్గాల పునర్విభజన, పార్లమెంట్ సీట్ల పెంపుదల, మహిళా రిజర్వేషన్ వంటి అంశాలతో పాటు ఎన్నికల్లో పోటీ చేసే కనిష్ఠ వయోపరిమితి తగ్గింపు అంశాన్ని కూడా కేంద్ర ప్రభుత్వం పరిశీలించాలని కోరారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో యువత పాత్రను మరింత విస్తరించడం దేశ భవిష్యత్‌కు అవసరమని ఆయన తెలిపారు.

# పరీక్షా విధానంలో సంస్కరణలకు.. హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్

నీట్ పేపర్ లీక్ అనంతరం విద్యార్థుల ప్రయోజనాలను కాపాడేందుకు ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుందని గుర్తుచేసిన ప్రధాని.. సంస్కరణల ద్వారా పరీక్షా వ్యవస్థను మరింత బలోపేతం చేయడంపై దృష్టి సారిస్తామని చెప్పారు. "విద్యార్థుల సంక్షేమం కోసం భారత ప్రభుత్వం ఇప్పటికే పలు చర్యలు తీసుకుంది. స్టూడెంట్స్ భవిష్యత్తుతో ఆడుకున్నవారు ఇప్పటికే జైళ్లలో మగ్గుతున్నారు. ఇప్పటికే మేం ఫాస్ట్‌ట్రాక్ కోర్టులను ఏర్పాటు చేశాం. సోమవారం పార్లమెంటులో.. అత్యంత కఠినమైన నిబంధనలతో కొత్త చట్టం తెచ్చేందుకు సిద్ధమవుతున్నాం" అని మోదీ తాజా వీడియో సందేశంలో వివరించారు. ప్రభుత్వం తక్షణ చర్యల గురించి మాత్రమే కాకుండా.. దీర్ఘకాలంలో చేపట్టాల్సిన సంస్థాగత సంస్కరణల దిశగా కృషి చేస్తోందని చెప్పారు. "మనం భవిష్యత్తు గురించి కూడా ఆలోచించాలి. మన పరీక్షా వ్యవస్థ విశ్వసనీయంగా, పారదర్శకంగా ఉండాలి. టెక్నాలజీని గరిష్ఠంగా వినియోగించుకోవాలి. వీటన్నింటినీ దృష్టిలో పెట్టుకుని.. అంతర్జాతీయంగా పేరొందిన సాంకేతిక నిపుణుడు నందన్ నిలేకనీ నేతృత్వంలో పరీక్షావిధానంలో సంస్కరణల నిమిత్తం ఒక హై-పవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను ఏర్పాటు చేయాలని మేం నిర్ణయించాం" అని మోదీ పేర్కొన్నారు. భవిష్యత్తులో నిర్వహించే పరీక్షల విశ్వసనీయతను మరింత మెరుగుపరచేందుకు.. ఆ టాస్క్‌ఫోర్స్ చేసే సిఫారసులను వీలైనంత త్వరగా అమలుచేస్తామన్నారు. కాగా.. మోదీ ప్రకటించిన హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌పై కాంగ్రెస్ పార్టీ స్పందించింది. ఇది పేపర్‌లీక్ విషయంలో దారుణంగా దెబ్బతిన్న ప్రధాని మోదీ ఇమేజ్‌ని బాగుచేసుకునేందుకు చేస్తున్న హై-పవర్డ్ ప్రయత్నం అని కాంగ్రెస్ సీనియర్ నేత జైరామ్ రమేశ్ ఎద్దేవా చేశారు. 2024 జూన్‌లో సైతం.. నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమైన మోదీ సర్కారు డాక్టర్ కె.రాధాకృష్ణన్ నేతృత్వంలో ఒక హైలెవల్ కమిటీని ఏర్పాటు చేసిందని గుర్తుచేశారు. మళ్లీ 2026 జూలైలో కూడా నీట్ సహా పలు పరీక్షల నిర్వహణలో విఫలమై హైపవర్డ్ టాస్క్‌ఫోర్స్‌ను నియమించిందంటూ మోదీ సర్కారు వైఫల్యాలపై 'ఎక్స్' వేదికగా ధ్వజమెత్తారు. రాధాకృష్ణన్ కమిటీ చేసిన 101 సిఫారసులను మోదీ సర్కారు ఇంకా అమలు కూడా చేయకముందే కొత్త కమిటీ వచ్చిందని వ్యంగ్యంగా అన్నారు. 2024, 2026 నడుమ మోదీ సర్కారు ఎన్‌టీఏకు ఫుల్‌టైమ్ డైరెక్టర్ జనరల్‌ను కూడా నియమించలేకపోయిందని దుయ్యబట్టారు.

దేశంలో యువతీ యువకులంతా ఆత్మవిశ్వాసం, ఆత్మనిర్భరతతో సాధికారత సాధించేలా చేయడమే కేంద్ర ప్రభుత్వ లక్ష్యమని మోదీ అన్నారు. కేంద్ర ప్రభుత్వం 'మై భారత్' ద్వారా చేపట్టిన వికసిత్ వైబ్రెంట్ విలేజ్ కార్యక్రమానికి ఎంపికైన 400 మంది యువతతో ప్రధాన మోదీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఆదివారం మాట్లాడారు. నేటి యువతలో ఒంటరిగా (సోలో) ప్రయాణించడం ఓ ట్రెండ్‌గా మారుతోందని మోదీ అన్నారు. ఓ వ్యక్తి ప్రపంచంతోపాటు తనని తాను తెలుసుకునేందుకు సోలో ట్రావెలింగ్ ఎంతో ఉపయోగపడుతుందని తెలిపారు. ఒంటరిగా ప్రయాణం మొదలుపెట్టిన మీరంతా ఓ కుటుంబం అయ్యారని వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న యువతను ఉద్దేశించి అన్నారు.

# సర్ ఫారం తిరిగివ్వకుంటే ఓటు గల్లంతే!

(మొదటి పేజీ తరువాయి)

కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాలు పూరించి ఎన్నికల సంఘం నియమించిన బూత్ లెవల్ అధికారులకు (బీఎల్ఓ) తిరిగివ్వకుంటే ఓటు గల్లంతు కానుంది. ఈ క్రమంలో ఎన్నికల సంఘం ఫారాల పూరింపును కొంత సడలించింది. వివరాలు నింపేందుకు ఏవైనా సమస్యలున్నట్లయితే కేవలం మూడో కాలంలో ప్రస్తుత చిరునామా రాసి ఇవ్వాలని సూచిస్తోంది. అసంపూర్తి వివరాలకు సంబంధించి ఎన్నికల సంఘం ఇచ్చే నోటీసుకు నిర్దేశించిన ఏదేని ఐడీ కార్డుతో బదులివ్వడం ద్వారా ఓటు హక్కును ఇక్కడే ఉంచుకునే అవకాశం ఉంటుంది. వివరాలను నింపలేక ఎన్యూమరేషన్ ఫారాన్ని ఇంట్లోనే ఉంచుకుంటే మాత్రం ఓటు రద్దవుతుందనే విషయాన్ని అధికారులు గుర్తుచేస్తున్నారు. ఈ నేపథ్యంలో ఓటరు నమోదు పత్రాలు నింపడానికి సహాయ పడేందుకు ఎన్నికల సంఘం కొత్తగా మరిన్ని హెల్ప్‌లైన్లను ఏర్పాటు చేసింది. **బీఎల్ఓల ఇక్కట్లు....** ఓటర్ జాబితా ప్రత్యేక సమగ్ర సవరణ (సర్)లో బాగంగా పంపిణీ చేసిన ఎన్యూమరేషన్ పత్రాలను తిరిగి సేకరించేందుకు పలుచోట్ల బీఎల్ఓలు అవస్థలు పడుతున్నారు. చిరునామాలు మారడం, పట్టణాల్లో ఓటు హక్కు ఉన్నవారికి గ్రామాల్లోనూ ఉండడం వంటి కారణాలతో ప్రక్రియ నెమ్మదిగా సాగుతోంది. బీఎల్‌వోలు ఇంటింటికీ వెళ్లి ఆరా తీస్తున్నా, కొందరి ఓటర్ల ఆచూకీ లభించడం లేదు. రెండు ప్రాంతాల్లో ఓట్లు ఉన్నవారు పట్టణాల్లో ఓటును వదిలిం చుకోవాలని చూస్తున్నారు. ఇప్పటికే వారు స్వగ్రా మాల్లో ఎన్యూమరేషన్ పత్రాలను తీసుకున్నారు. దీంతో వారు తిరిగి బీఎల్ఓలకు పత్రాలను సమర్పించడం లేదు. మృతులు, శాశ్వతంగా వలస వెళ్లిన వారి ఓట్లను తొలగిస్తున్నారు. గ్రామాలను వదిలి వెళ్లిన జాబితాను ప్రత్యేకంగా తయారు చేస్తున్నారు. అందుబాటులో లేని ఇంటి ఓనర్లను ఫోన్లో సంప్రదిస్తున్నారు. కొంతమంది సమయం ఉంది కదా! అని దాట వేస్తుండగా, మరికొందరి ఫోన్లు పని చేయక పోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దీంతో పక్కింటి వారితో మాట్లాడి స్థానికంగా ఉండటం లేదని వివరాలు నమోదు చేసుకుం టున్నారు. ఆగస్టు 3తో గడువు ముగుస్తుండటంతో అధికార యంత్రాంగం పూర్తిగా సర్ ప్రక్రియపైనే దృష్టి పెట్టింది. **తేల్చుకోని డబుల్ ఓటర్లు** హైదరాబాద్‌తో పాటు రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో నివసిస్తున్న వారిలో కొంతమందికి గ్రామాల్లోనూ ఓట్లున్నాయి. అక్కడే ఉంచుకోవాలా? ఇక్కడ కొనసాగించాలా? అనే మీమాంసలో ఉన్నారు. గ్రామాల్లో భూములు, ఇండ్లు ఉన్నవారు అక్కడి జాబితాల్లోనే పేర్లు ఉంచేందుకు ఆసక్తి చూపిస్తున్నట్టు సమాచారం. వీరందరికీ నగరంలో ఎన్యూమరేషన్ ఫారాలు అందించగా తిరిగి అప్పగించాలని కోరుతున్నప్పటీ పట్టించుకోవట్లేదు. సంబంధిత బీఎల్‌వోలకు అప్పగించి ఎక్కడ నమోదు చేసుకున్నారో చెబితే ఆ విషయాన్ని 'సర్'లో నమోదు చేస్తామని ఎన్నికల సంఘం చెబుతున్నా పట్టించుకోవడం లేదు. ఫలితంగా ఫారాల అందజేత కార్యక్రమం నగరాల్లో మందకొడిగా సాగుతోంది. **బూత్‌ల వారీగా డిజిటలైజేషన్...** రాష్ట్ర వ్యాప్తంగా బూత్‌ల వారీగా బీఎల్ఓలు ఓటర్లకు సంబంధించిన వివరాలను డిజిటలైజ్ చేస్తున్నారు. ప్రతి రోజు తమకందిన ఎన్యూమరేషన్ ఫారాలను నమోదు ఎన్నికల సంఘం వెబ్‌సైట్లో నమోదు చేసి వివరాలను పై అధికారులకు నివేదిస్తున్నారు. అందుబాటులో లేని, ఇతర ప్రాంతాలకు వెళ్లిపోయిన, మృతిచెందిన వారి వివరాలను పొందుపర్చి, తొలగింపు జాబితాలో చేరుస్తున్నారు. ఓటర్లు పూరించిన ఎన్యూమరేషన్ ఫారాలను సకాలంలో తిరిగి సమర్పించకపోవడంతో డిజిటలైజేషన్ ప్రక్రియ మందకొడిగా సాగుతోంది.

# ఎపిలో రోజురోజుకూ పెరుగుతున్న కరోనా కేసులు..

**హైదరాబాద్,జూలై 26 (రిపబ్లిక్ న్యూస్)** :ఎపిలో కరోనా వైరస్ పాజిటివ్ కేసులు రోజు రోజుకూ ఎక్కువవుతున్నాయి. ఇప్పటి వరకూ అందని అధికారిక లెక్కల ప్రకారమే 39 కేసులు నమోదయ్యాయి. అయితే అనధికారికంగా మరికొన్ని కేసులుండవచ్చు. ఎపిలో రోజురోజుకు పెరుగుతున్న కరోనా కేసులు పెరుగుతుండటంతో జనంలో ఆందోళన వ్యక్తమవుతుంది. శనివారం రాష్ట్ర వ్యాప్తంగా మరో ఏడు కరోనా కేసులు నమోదు కావడంతో కరో నా వైరస్ వేగంగా విస్తరిస్తుందని వైద్య నిపుణులు కూడా అభిప్రాయపడుతున్నారు.అయితే ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని, భయపడా ల్సిన అవసరం లేదని, అనవసర ఆందోళన చెందవద్దని సూచిస్తున్నారు. ఒమిక్రాన్ వేరియంట్ వైరస్ కావడంతో జలుబు, దగ్గు, జ్వరం, గొంతు నొప్పితో బాధపడుతున్నారు. ఈ లక్షణాలు కనిపిస్తే వెంటనే వైద్యులను సంప్రదించి కోవిడ్ పరీక్షలు చేయించుకోవాలని వైద్య నిపుణులు సూచి స్తున్నారు. ఇక కరోనా వైరస్ వ్యాప్తితో ప్రభుత్వం




అప్రమత్తమయింది. అన్ని ప్రభుత్వ ఆసుపత్రుల్లో కోవిడ్ ప్రత్యేక వార్డులను ఏర్పాటు చేశారు. అయితే చాలా మంది ఇన్ పేషెంట్లుగా చేరడం లేదని, హోం ఐసొలేషన్ లో చికిత్స పొందుతున్నారని వైద్యులు చెబుతున్నారు. ఈ వేరియంట్ అంత ప్రమాదకరం కాదని అంటున్నారు. మృతి చెందిన నలుగురు దీర్ఘకాలిక రోగాలతో బాధపడుతున్న వారేనని అన్నారు. అయితే దీర్ఘకాలిక రోగులున్న వారు మాత్రం తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వైద్యులు సూచిస్తున్నారు. చలికాలం కావడంతో వైరస్ వేగంగా విజృంభించడానికి అవకాశాలను కొట్టి పారేయలేమని వైద్య నిపుణులు చెబుతున్నారు. అందుకే బయటకు వెళ్లినప్పుడు విధిగా మాస్క్ లను ధరించాలని, బయట నుంచి వచ్చిన తర్వాత చేతులను శుభ్రంగా కడుక్కోవాలని సూచిస్తున్నారు.

# వీర జవాన్ల త్యాగం ఎప్పటికీ స్ఫూర్తిదాయకం: ప్రధాని మోడీ

(మొదటి పేజీ తరువాయి)

వారు ప్రదర్శించిన సాహసం ప్రతి భారతీయుడికి గర్వకారణం. వారి అచంచలమైన దేశభక్తి, కర్తవ్యనిష్ఠ భావితరాలకు స్ఫూర్తినిస్తూనే ఉంటుంది" అని ప్రధాని పేర్కొన్నారు.

# కేంద్ర విద్యాశాఖ మంత్రిగా ప్రహ్లాద్ జోషి బాధ్యతల స్వీకారం

(మొదటి పేజీ తరువాయి)

స్వీకరించిన అనంతరం ప్రహ్లాద్ జోషి సోషల్ మీడియాలో స్పందించారు. 'కేంద్ర విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు స్వీకరించాను. నాపై నమ్మకం ఉంచి ఈ బాధ్యతను అప్పగించిన ప్రధాని మోడీకి కృతజ్ఞతలు. వినయంతో, కర్తవ్య నిష్ఠతో ఈ బాధ్యతను స్వీకరిస్తున్నాను' అని పేర్కొన్నారు. కర్నా టకకు చెందిన ప్రహ్లాద్ జోషి ధార్వాడ్ లోక్‌సభ స్థానం నుంచి ఐదుసార్లు ఎంపీగా గెలుపొందారు. గతంలో పార్లమెంటరీ వ్యవహారాలు, బొగ్గు, గనుల శాఖల మంత్రిగా పనిచేశారు. ప్రస్తుతం వినియోగదారుల వ్యవహారాలు, ఆహారం, ప్రజా పంపిణీ శాఖ పునరుత్పాదక ఇంధన శాఖల మంత్రిగా ఉన్నారు. ఇక నుంచి విద్యా శాఖ అదనపు బాధ్యతలను కూడా నిర్వర్తించనున్నారు.

# బాలకృష్ణను పరామర్శించిన బాబు..

(మొదటి పేజీ తరువాయి)

ఇటీవల మోకాలికి విజయవంతంగా శస్త్రచికిత్స జరిగిన విషయం విదితమే. ఈ సందర్భంగా చంద్రబాబు తన బావమరిది అయిన బాలకృష్ణ ఆరోగ్య పరిస్థితి గురించి అడిగి తెలుసుకున్నారు. ఆయన ఎంత వేగంగా కోలుకుంటున్నదీ వాకబు చేశారు.అనంతరం వైద్యులతో ప్రత్యేకంగా మాట్లాడి బాలకృష్ణకు అందిస్తున్న చికిత్స, తదుపరి పునరావాస ప్రణాళికల గురించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రస్తుతం బాలకృష్ణ ఆరోగ్యం నిలకడగా ఉందని, నిపుణుల బృందం పర్య వేక్షణలో ఉన్నారని పేర్కొన్నాయి. మరికొన్ని రోజుల పాటు విశ్రాంతి అవసరమని వైద్య బృందం స్పష్టం చేసిం ది. వైద్యుల సూచనల మేరకు త్వరలోనే బాలకృష్ణ డిశ్చార్జ్ అయ్యే అవకాశాలు ఉన్నాయి. సంపూర్ణ ఆరోగ్యంతో బాల కృష్ణ తిరిగి ఇంటికి చేరుకోవాలని, మళ్లీ ఎప్పటి లాగే షూటిం గ్‌లలోనూ, ప్రజా సేవలోనూ వేగంగా పాల్గొనాలని అభిమానులు సామాజిక మాధ్య మాల వేదికగా ఆకాంక్షిస్తున్నారు.

# ఆదిలాబాద్ ఎయిర్‌ఫీల్డ్‌కు గ్రీన్ సిగ్నల్

(మొదటి పేజీ తరువాయి)

తెలిపారు. రహదారుల మళ్లింపు, 765 కేవీ హైటెన్షన్ విద్యుత్ లైన్ల తరలింపు, వాగుల మళ్లింపు, మిషన్ భగీరథ తాగునీటి పైప్‌లైన్ల మార్పు, విద్యుత్ స్తంభాల తొలగింపు వంటి అన్ని అనుబంధ పనులకు అవసరమైన నిధులను కూడా పరిపాలనా అనుమతిలో భాగంగా కేటాయించినట్టు తెలిపారు. భారత వైమానిక దళం, ఎయిర్‌పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా సంయుక్తంగా అభివృద్ధి చేయనున్న ఈ ఎయిర్‌ఫీల్డ్ వల్ల ఉత్తర తెలంగాణలో పారిశ్రామికాభివృద్ధి, పెట్టుబడులు, కార్గో రవాణా, పర్యాటకం, రక్షణ రంగాలకు ఊతం లభించడంతో పాటు వేలాది మంది యువతకు ప్రత్యక్ష, పరోక్ష ఉపాధి అవకాశాలు ఏర్పడతాయని అన్నారు. భూసేకరణతో పాటు రహదారులు, విద్యుత్ లైన్లు, ఇతర మౌలిక వసతుల మార్పిడి పనులను ఈ ఏడాది డిసెంబర్ నాటికి పూర్తి చేయాలని జిల్లా యంత్రాంగాన్ని ఆదేశించినట్టు వెంకటరెడ్డి తెలిపారు.

# ఇది ఆరంభమే...

**న్యూఢిల్లీ, జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) ::** కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయడంతో న్యూఢిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద 'కాక్రోచ్ జనతా పార్టీ'(సీజేపీ)గత 37 రోజులుగా నిర్వహిస్తున్న దీక్షను విరమించింది. అనంతరం సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ దీప్కే ఆదివారం ఉదయం ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. తనకు టైఫాయిడ్ సోకడంతో పాటు జ్వరం 101 డిగ్రీలకు చేరడంతో చివరిరోజు నిరసనకారులను వ్యక్తిగతంగా కలువలేకపోయానని, ఇందుకు క్షమించాలని కోరారు.దేశం కోసం కష్టపడిన ప్రతి కార్యకర్తకూ, మద్దతుదారులకూ ఆయన కృతజ్ఞతలు తెలిపారు. విమర్శల వల్లే మరింత మెరుగయ్యామని, ఇది ఆరంభం మాత్రమేనని, సీజేపీ ప్రయాణం ముందుకు సాగుతుందన్నారు. సీజేపీ ముఖ్యప్రతినిధి సౌరవ్ దాస్ మాట్లాడుతూ ఢిల్లీతో పాటు బీజేపీ పాలిత రాష్ట్రాల్లో విద్యార్థులపై ఎఫ్ఐఆర్‌లను ఉపసంహరించేందుకు ప్రభుత్వం అంగీకారం తెలిపిందన్నారు.

# వైసీపీ విధానాలను ఎండగట్టండి

(మొదటి పేజీ తరువాయి)

రెండేళ్ల కూటమి పాలనపై సోమవారం నుంచి 45 రోజుల పాటు ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం చేపట్టనున్న సందర్భంగా చంద్రబాబు పార్టీ నాయకులతో ఆదివారం టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. రెండేళ్ల పాలనపై చేపట్టాల్సిన ఇంటింటి ప్రచారం, ప్రజల్లోకి తీసుకెళ్లాల్సిన అంశాలపై పార్టీ నేతలకు దిశానిర్దేశం చేశారు. 'ఓట్లేయాలని ఎన్నికల సమయంలో ఇంటింటికీ వెళ్లి చెప్పారు.ఇచ్చిన హామీలను వివరించారు. అదే విధంగా ఇప్పుడు కూడా ప్రతి ఇంటికి వెళ్లి మేమిచ్చిన హామీలను అమలు చేస్తున్నామని చెప్పాలి. ప్రజలు ఏమైనా అనుమానాలు వ్యక్తం చేస్తే వాటిని నివృత్తి చేయాలి. వారికి అర్థమయ్యేలా వివరించాలి' అని సీఎం చంద్రబాబు సూచించారు. గత ఎన్నికల్లో చరిత్రాత్మకమైన విజయాన్ని ప్రజలు అందించారని, ప్రజల ఆశీర్వాదం వల్లే సీట్లలుఖ 94 స్ట్రైక్ రేటువీ, 57 ఓట్లు సాధించగలిగామని అన్నారు. ఇంటింటికీ టీడీపీ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులు సీరియస్‌గా తీసుకోవాలని స్పష్టం చేశారు. మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలు సహా పార్టీ యంత్రాంగం మొత్తం ఈ కార్యక్రమంలో పాల్గొనాలని చెప్పారు. 'కూటమి మళ్లీ అధికారంలోకి రావడం ఖాయం. కానీ ఏమరుపాటు వద్దు. ప్రజలకు నచ్చని, వారు మెచ్చని పనులు చేయకూడదు. రాష్ట్రం కోసం కూటమి ప్రభుత్వం కచ్చితంగా కొనసాగాల్సిందే. ఇది ప్రతి ఒక్కరికీ అర్థమయ్యేలా చెప్పాలి. యువత సంక్షేమం కోసం కూటమి ప్రభుత్వం చేస్తున్న కార్యక్రమాలతో పాటు యువతను గొడ్డలి పార్టీ ఏ విధంగా నిర్వీర్యం చేసిందనే అంశాలను వివరించాలి. యువత భవితకు, వాళ్ల ఆలోచనలకు కూటమి ప్రభుత్వం ఇస్తున్న ప్రాధాన్యాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి' అని కోరారు.

'వైసీపీ ప్రభుత్వం చేసిన ఘోర తప్పిదాలు, విధ్వంసం వల్ల 151 సీట్ల నుంచి 11 సీట్లకు పడిపోయింది. టీడీపీ సహా కూటమి పార్టీలు చేసిన పోరాటాలు, ఎన్నికల్లో అనుసరించిన వ్యూహాలతో మంచి మెజార్టీలు సాధించగలిగాం. ప్రజలకు ఉపయోగపడేలా పాలన చేపడుతున్నాం. నిరంతరం ప్రజాభిప్రాయాలను పరిగణనలోకి తీసుకుంటున్నాం. స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని స్థానాలూ గెలవాలి. టీడీపీ సహా కూటమి పార్టీల అభ్యర్థుల గెలుపునకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలి. బూత్ కన్వీనర్లు సహా వివిధ పార్టీ హోదాల్లో పనిచేసిన వారు బాధ్యతతో పనిచేయాలి. ప్రజలు, కార్యకర్తలతో సన్నిహితంగా ఉండాలి. నాకు కావాల్సింది అనుచరులు కాదు పార్టీకి నాయకులు కావాలి. సమస్యలకు పరిష్కారం చూపగలిగే నైపుణ్యాలను అలవర్చుకోవాలి. లీడర్ షిప్ క్వాలిటీ పెంచుకోవాలి. డబ్బులు ఉన్నాయని, ఎలాగైనా గెలుస్తామనే ధీమాతో గొడ్డలి పార్టీ వ్యవహరించింది. కేవలం డబ్బులతోనే ప్రజాభిమానాన్ని పొందలేం. 2024 ఎన్నికలతో పాటు ఇటీవల జరుగుతున్న రాజకీయ పరిణామాలను గమనించాలి' అని చంద్రబాబు సూచించారు.

**విజయవంతం చేద్దాం: పల్లా**రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం కొలువుదీరి రెండేళ్లు పూర్తయిన సందర్భంగా టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రవ్యాప్తంగా అభివృద్ధి, సంక్షేమ ఫలాలపై విస్తృత ప్రచారాన్ని చేపట్టాలని పార్టీ శ్రేణులకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు పల్లా శ్రీనివాసరావు ఓ ప్రకటనలో పిలుపునిచ్చారు. ఈ ప్రజాచైతన్య యజ్ఞం 45 రోజుల పాటు నిర్విరామంగా కొనసాగనుందన్నారు. ఈ కార్యక్రమాన్ని పార్టీ శ్రేణులందరం కలిసి విజయవంతం చేద్దామని కోరారు. సూపర్-6 హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, విద్యార్థులకు అందిన లబ్ధిని ప్రజలకు వివరించాలని కోరారు. ఒకే రాజధాని-అభివృద్ధి వికేంద్రీకరణ, ఉత్తరాంధ్ర, రాయలసీమలో జరుగుతున్న అభివృద్ధిని వివరించాలని సూచించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No./2023/87888



# ఢిల్లీని కుదిపిన నీట్ ఉద్యమం





## విద్యార్థుల విజయకేతనం

- మంత్రి రాజీనామాతో ముగిసిన ఉద్రిక్తత
- ఢిల్లీలో విద్యార్థుల మిన్నంటిన సంబరాలు
- రాజ్యాంగం స్ఫూర్తి నింపిందన్న సీజేపీ
- ఆందోళనను విరమించిన యువత
- విద్యాభివృద్ధి నిర్మాణంలో
- భారత రాజ్యాంగం ఓ సువర్ణ అధ్యాయం సీజేపీ



**న్యూఢిల్లీ ప్రతినిధి,**
**జూలై 26, రిపబ్లిక్ ప్రత్యేక కథనం**

నీట్ లీకేజీ వ్యవహారంపై దేశంలో విద్యార్థులు చేపట్టిన ఆందోళన కార్యక్రమం ద్వారా యువత భారత రాజ్యాంగాన్ని స్ఫూతిగా విజయకేతనం ఎగరేసారని చెప్పవచ్చు. అందులో భాగంగా శాంతియుత ధర్నా విద్యార్థులు నిర్వహించిన విషయం తెలిసిందే.. విద్యార్థులకు పోరాట ఫలితంగా నీట్ లీకేజీకి బాధ్యత వహిస్తూ కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేశారు. యువత సంకల్పంతో ఉధృతంగా చేపట్టిన 49 రోజులకు పైగా ఆందోళన కార్యక్రమం చేపట్టి విద్యాభివృద్ధి సంక్షేమంలో భాగంగా భారత రాజ్యాంగం ఓ సువర్ణ అధ్యాయంగా మిగిలిందని చెప్పవచ్చని సీజేపీ అభిజిత్ దీప్కే అభివర్ణించారు. కేంద్రమంత్రి రాజీనామా అనంతరం ఢిల్లీలో సిజెపి మద్దతుదారులు దీక్ష శిబిరం వద్ద సంబరాలు అంబరాన్ని అంటాయి.



### ఈ విజయం విద్యార్థులందరిది -సీజేపీ

దేశ ప్రజాస్వామ్య చరిత్రలో యువ బొద్దింకలు బొబ్బిలి పులులై గర్జించి కేంద్ర విద్యా శాఖ మంత్రి రాజీనామా తో సరికొత్త అధ్యాయానికి తెర తీశారుఒకప్పుడు దేశం లో ఎక్కడ ఏ ప్రమాదం జరిగిన ఎవరూ అడగకనే గత పాలకులు వారే స్వయంగా రాజీనామా చేసే వారు కానీ ఇప్పుడు యువతరం ఢిల్లీ నడి వీధుల్లో పోరాడి విద్యా వ్యవస్థ ను కాపాడుకునే గొప్ప ప్రయత్నం చేసి సాధించారు జెన్ జీ లతో మామూలుగా ఉండదు అని నిరూపించారు.



ప్రజాస్వామ్యం గెలిచింది. కేంద్రానికి యువత సత్తా ఏంటో చూపించాం. ఈ పోరాటంలో విద్యార్థులు విజయం సాధించారు.

### చరిత్రలో దీప్కే పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది

నీటి పరీక్షలో చోటు చేసుకున్న పరిణామాలు ఆందోళనలు కలిగించినప్పటికీ దేశవ్యాప్తంగా విద్యార్థి సంఘాలు
యువత భారీ ఎత్తున ధర్నా నిరసన కార్యక్రమాలు చేపట్టిన విషయం తెలిసిందే... శక్తివంతమైన విద్యా వ్యవస్థ దేశానికి పునాది అయినప్పటికీ... యువత, విద్యార్థు ఆశలు ఆశయాల వలయంలో చిక్కుకొని కొట్టుమిట్టాడుతున్న తరుణంలో .. సీజేపీ అభిజిత్ దీప్కే విద్యార్థుల వెన్నంటి నిలిచాడు. దేశ చరిత్రలో అభిజిత్ దీప్కే పేరు సువర్ణ అక్షరాలతో లిఖించబడుతుంది. దేశ విద్యావ్యవస్థలో పెను మార్పులు సంచలనంగా మారడంతో ప్రభుత్వాల వెన్నులో వణుకు పుట్టించిన ఓ యుగపురుషుడు అభిజిత్ దీప్కే. కాలం పెను మార్పులను సంతరించినప్పటికీ విద్యార్థి లోకానికి ఆయన అందించిన ప్రేరణ, ఆశయం అకుంఠిత దీక్షతో దేశ రాజకీయాల్లో పెను ప్రకంపనలను రేకెత్తించారు.
అభిజిత్ రగిలించిన ఉద్యమ స్ఫూర్తి దేశ చరిత్రలో స్థాయిగా నిలిచిపోయిందని చెప్పవచ్చు. నీట్ లీకేజ్ తో దేశవ్యాప్తంగా అధిక సంఖ్యలో విద్యార్థుల మరణించినసంగతి విధితమే. అయితే నీట్ లీకేజీ తో విద్యార్థుల ఆత్మహత్యలు ఆగడం లేదు. వీటికి కేంద్ర ప్రభుత్వం బాధ్యత వహించాల్సి ఉంది. కేంద్ర విద్యా శాఖ వ్యవస్థలో పెను మార్పులు సంతరించుకోవాల్సి ఉంది. మరణించిన
విద్యార్థుల కుటుంబాలకు సమచిత పరిహారం చెల్లించేందుకు ప్రభుత్వం అంగీకరించాలి. విద్యార్థులపై ఉన్న కేసులను ఎత్తివేసేందుకు కేంద్ర విద్యాశాఖ అంగీకరించడంతో సీజేపీ నేతలు తక్షణ దీక్షను నిర్మించారు.
ప్రజాస్వామ్యంలో విద్యార్థులు సాధించిన విజయకేతనం దేశ చరిత్రలో సువర్ణ అధ్యాయం అనే చెప్పవచ్చు. దీంతో అభిజిత్ యువతను అభినందించడమే కాక భావోద్వేగానికి గురైన అభిప్రా దివంగత విద్యార్థులకు నివాళిగా మౌనం పాటించారు.

### ఓ మహిళ సిరా ద్రవాన్ని చల్లడంతో ఉద్రిక్తతలకు దారి



సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్‌చుక్ జంతర్ మంతర్ వద్ద దీక్షకు దిగి, తన 21 రోజుల నిరాహార దీక్షతో ఉద్యమానికి నైతిక బలాన్ని అందించారు. ఆరోగ్యం క్షీణించడంతో ఆయనను ఆసుపత్రికి తరలించాల్సి వచ్చింది. ఇదే సమయంలో సీజేపీ వ్యవస్థాపకుడు అభిజీత్ డిప్కే దీక్షకు కూర్చుంటుండగా, ఓ మహిళ ఆయనపై సిరా ద్రవాన్ని చల్లడం ఉద్రిక్తతలకు దారితీసింది. ఈ ఘటనలన్నీ ఒకవైపు ఘర్షణ వాతావరణాన్ని సృష్టిస్తే, మరోవైపు ఉద్యమాన్ని మరింత ఉద్ధృతం చేశాయి. )

### ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం: వాంగ్చుక్



కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామాపై సామాజిక కార్యకర్త సోనమ్ వాంగ్చుక్ స్పందించారు. "ఇది ప్రజాస్వామ్యానికి దక్కిన విజయం" అంటూ సోషల్ మీడియాలో పోస్ట్ చేశారు. విద్యార్థులు, యువత శాంతియుతంగా సాగించిన ఉద్యమం ఫలించిందని పేర్కొన్నారు. ఇకపై బాధ్యతాయుతమైన విద్యా సంస్కరణలపై ప్రభుత్వం దృష్టి పెట్టాలని ఆయన కోరారు.

### విద్యార్థులు గలమెత్తిన సంఘటన ఢిల్లీని వనికించింది

సీజేపీ ప్రతినిధులతో కేంద్ర మంత్రులు జేపీ నడ్డా జితేంద్ర సింగ్ చర్చలు జరిపి డిమాండ్లను అంగీకరించడం తర్వాత వాటిపై హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించి దేశ త్రివర్ణ పథకాలతో విద్యార్థులు సందడి చేశారు. విద్యార్థులను శిబిరాన్ని ఖాళీ చేయించాలని పోలీసులు ప్రత్యేక పోలీస్ కమిషనర్ భాష్ప వాయువు ప్రయోగించి లాఠీ చిలిపించిన అనంతరం విద్యార్థులు వెళ్లడానికి సమీప మెట్రో స్టేషన్లో ప్రవేశ నిష్క్రమణ మార్గాలను తెరిచింది. ప్రజాస్వామ్య సాధించిన ఘనవిజయమని సోనం వాంఛిక్ వ్యాఖ్యానించారు అయితే శాంతియుత సహనాలు గెలిచారని పేర్కొన్నారు. దేశ నలమూలల నుంచి భయం లేకుండా విద్యార్థులు గలమెత్తిన సంఘటన ఢిల్లీని వనికించింది. నీట్ పరీక్ష పత్రాల లీకేజీ కి శిక్ష ల బిల్లును ప్రవేశపెట్టనున్నట్లు కేంద్ర ప్రకటించిన విషయం తెలిసిందే.
నీట్ లీకేజీ కేసుల విచారణకు న్యాయమూర్తి అనుగ్రోవర్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. దేశవ్యాప్తంగా విద్యార్థి లోకం ఆందోళన కారణంగా ధర్మేంద్ర రాజీనామా చేసిన విషయం తెలిసిందే. విద్యా కుసుమాలు దేశ విద్య వ్యవస్థ కాంక్షను ముందుకు తీసుకుపోవడంలో చూపిన చొరవ అమోఘం. సంఘటిత శక్తులను ఎదుర్కొని, ప్రాణాలను ఎదురొడ్డి దేశ విద్యార్థుల భవిష్యత్తు కోసం నినదించిన దివంగత విద్యా కుసుమాలకు వినమ్ర నివాళులు. దేశ భవిష్యత్తు యువత విద్యార్థుల చేతుల్లోనే ఉందని చెప్పనకనే చెప్పవచ్చు. కాలం గాయాలను మాన్పవచ్చు కానీ .. సంఘటిత శక్తులను ఎదుర్కొని ప్రాణాలు అర్పించిన ప్రతి విద్యార్థులకు సీజేపీ నాయకులు, విద్యార్థులు, యువత నివాళి అర్పించి, మౌనం పాటించారు.
బరువెక్కిన హృదయాలతో దివంగత విద్యార్థులను స్మరించుకుంటూ కన్నీటి పర్యవంతమైన సంఘటన అందరిని కలచివేసింది. వీధుల్లో మొదలైన ఈ పోరాటం, ప్రభుత్వంతో చర్చల వరకు వెళ్లింది. చివరికి, లక్షలాదిమంది విద్యార్థుల భవిష్యత్తు కోసం, వారి ఆకాంక్షల కోసం సాగిన ఈ అలుపెరగని పోరాటం ఫలించింది. కేంద్రమంత్రి రాజీనామా ప్రకటన వెలువడగానే, 49 రోజులుగా ఆగ్రహంతో రగిలిపోయిన జంతర్ మంతర్ ప్రాంగణం ఒక్కసారిగా విజయోత్సవ సంబరాలతో మార్మోగింది. సీజేపీ నాయకులు మద్దతు దారుల తో కలిసి ఆనందోత్సాహంలో మునిగిపోయారు.





ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# రమాకాంత్ మృతికి ఏపీడబ్ల్యూజేఎఫ్ సంతాపం

## అవయవదానంతో ఆరుగురికి ప్రాణదానం

## కెమెరామెన్ రమాకాంత్ సేవలు చిరస్మరణీయం



**అనంతపురం క్రైమ్, జూలై 26,(రిపబ్లిక్ న్యూస్):**
సాక్షి మాజీ వీడియో జర్నలిస్టు (కెమెరామెన్) రమాకాంత్ రెడ్డి మృతి పట్ల ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్టుల ఫెడరేషన్ (ఏపీడబ్ల్యూజేఎఫ్) అనంతపురం నగర శాఖ తీవ్ర సంతాపం వ్యక్తం చేసింది. రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి చికిత్స పొందుతూ బ్రెయిన్ డెడ్ అయిన రమాకాంత్ రెడ్డి, మరణానంతరం తన అవయవాలను దానం చేసి ఆరుగురికి ప్రాణదానం చేయడం సమాజానికి ఆదర్శమని ఫెడరేషన్ నాయకులు కొనియాడారు.ఏపీడబ్ల్యూజేఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు, జిల్లా అధ్యక్షుడు షఫీ ఉల్లా, నగర అధ్యక్షుడు కేశవ, నగర ప్రధాన కార్యదర్శి ఉపేంద్ర, జాయింట్ సెక్రటరీలు పవన్, రవీంద్ర, కోశాధికారి అనిల్ కుమార్ చౌదరి, ఉపాధ్యక్షుడు రాజారెడ్డి, నగర శాఖ నాయకుల ఆధ్వర్యంలో విడుదల చేసిన ప్రకటనలో రమాకాంత్ అందించిన జర్నలిజం సేవలు చిరస్మరణీయమని పేర్కొన్నారు. ఎలక్ట్రానిక్ మీడియా రంగంలో అంకితభావంతో పనిచేసిన ఆయన మరణం జర్నలిస్టు కుటుంబానికి తీరని లోటని తెలిపారు.జిల్లా ప్రధాన కార్యదర్శి రేపటి రామాంజనేయులు మాట్లాడుతూ జర్నలిస్టు సోదరుడు రమాకాంత్ రెడ్డి అకాల మరణం అత్యంత బాధాకరం. ఆయన పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని భగవంతుడు ప్రసాదించాలని కోరుకుంటున్నాం అని నివాళులర్పించారు.రోడ్డు ప్రమాదంలో బ్రెయిన్ డెడ్ అయిన రమాకాంత్ రెడ్డి తన అవయవాలను దానం చేసి పలువురికి కొత్త జీవితాన్ని అందించారు. మరణానంతరం కూడా తన అవయవాలతో ఆరుగురికి ప్రాణదానం చేసిన ఆయన మానవత్వానికి నిలువెత్తు నిదర్శనంగా నిలిచారని ఏపీడబ్ల్యూజేఎఫ్ నాయకులు పేర్కొన్నారు. రమాకాంత్ రెడ్డి పార్థివదేహం సోమవారం ఉదయం పెనుకొండలోని నారాయణమ్మ కాలనీలోని ఆయన స్వగృహానికి తీసుకొని వచ్చి అనంతరం అంత్యక్రియలు నిర్వహించనున్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులు, ప్రజాప్రతినిధులు, స్నేహితులు పెద్ద సంఖ్యలో హాజరై తుది నివాళులు అర్పించనున్నారు.

# రౌడీ షీటర్లకు కర్నూలు పోలీసుల కౌన్సిలింగ్

## నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సత్ప్రవర్తనతో జీవించాలి

## చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని హెచ్చ





**కర్నూలు క్రైమ్ ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
జిల్లాలో నేర నియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా రౌడీ షీటర్లు, నేరచరిత్ర కలిగిన వ్యక్తులు మరియు చెడు నడత కలిగిన వారితో కర్నూలు పోలీసులు ప్రత్యేక కౌన్సిలింగ్ కార్యక్రమాలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ విక్రాంత్ పాటిల్, ఐపీఎస్ ఆదేశాల మేరకు అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ఈ కార్యక్రమాలు చేపట్టారు.ఈ సందర్భంగా పోలీసు అధికారులు రౌడీ షీటర్లకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని సూచించారు. సమాజంలో గౌరవప్రదమైన జీవితం గడపడానికి చట్టబద్ధమైన మార్గాలను అనుసరించాలని, ఎటువంటి చట్ట వ్యతిరేక కార్యకలాపాల్లో పాల్గొనరాదని స్పష్టం చేశారు.అలాగే నేరాలకు పాల్పడినట్లయితే చట్టప్రకారం కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. శాంతిభద్రతలకు భంగం కలిగించే చర్యలను పోలీసులు ఏమాత్రం ఉపేక్షించబోరని పేర్కొన్నారు.
జిల్లాలో ప్రశాంత వాతావరణం నెలకొల్పేందుకు ప్రజల సహకారం అవసరమని, నేరరహిత సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పోలీసు అధికారులు పిలుపునిచ్చారు.

# జూలై 28 విద్యార్థియువత ర్యాలీ పోస్టర్ విడుదల

## ర్యాలీని విజయవంతం చేయాలని పార్టీ శ్రేణులు, యువత, విద్యార్థులకు వైఎస్సార్‌సీపీ నేతల పిలుపు



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
మాజీ ముఖ్యమంత్రి, వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఆదేశాల మేరకు, రాష్ట్ర యువజన విభాగం అధ్యక్షులు జక్కంపూడి రాజా పిలుపు మేరకు, కర్నూలు జిల్లా వైఎస్సార్‌సీపీ అధ్యక్షులు ఎస్.వి. మోహన్ రెడ్డి ఆదేశాలనుసారం ఈ నెల 28న నిర్వహించనున్న వైఎస్సార్‌సీపీ విద్యార్థియువత ర్యాలీ పోస్టర్‌ను కర్నూలులోని ఎస్‌వి కాంప్లెక్స్ రెండో అంతస్తులో ఉన్న జిల్లా పార్టీ కార్యాలయంలో యువజన, విద్యార్థి విభాగాల నాయకులు సంయుక్తంగా విడుదల చేశారు.ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, జూలై 28న నిర్వహించనున్న విద్యార్థియువత ర్యాలీని ఘనవిజయం చేయాలని పార్టీ శ్రేణులు, యువత, విద్యార్థులకు పిలుపునిచ్చారు. రాష్ట్రంలో యువత, విద్యార్థుల సమస్యలపై పార్టీ పోరాటాన్ని మరింత బలోపేతం చేసే దిశగా ఈ ర్యాలీ కీలకంగా ఉంటుందని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా యువజన విభాగం అధ్యక్షులు ఎద్దుల శివారెడ్డి, జిల్లా స్టూడెంట్ విభాగం అధ్యక్షులు ప్రశాంత్, పాణ్యం యువజన విభాగం అధ్యక్షులు దుర్గ ప్రసాద్, స్టూడెంట్ వింగ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మని రెడ్డి, యువజన విభాగం జిల్లా కార్యదర్శి మధు మోహన్ రెడ్డి, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ అధికార ప్రతినిధి గౌతమ్, రాష్ట్ర స్టూడెంట్ వింగ్ కార్యదర్శి సాయి, నగర స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు అన్వార్ భాష, పాణ్యం స్టూడెంట్ వింగ్ అధ్యక్షులు సంతోష్, యువజన విభాగం జిల్లా కార్యదర్శి జగదీశ్ రెడ్డి తదితర యువజన, విద్యార్థి విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చేనేత ఉద్యమ నేత ప్రగడ కోటయ్యకు ఘన నివాళి

## నగరపాలక సంస్థ కార్యాలయంలో జయంతి వేడుకలు -కమిషనర్ చల్లా ఓబులేసు నివాళులర్పణ



**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
భారత స్వాతంత్ర్య సమరయోధుడు, ప్రముఖ రాజకీయ నాయకుడు, ఆంధ్రప్రదేశ్‌లో చేనేత ఉద్యమానికి ప్రధాన నాయకుడైన కీ.శే. ప్రగడ కోటయ్య జయంతిని పురస్కరించుకుని నగరపాలక సంస్థ కార్యాలయంలో ఘనంగా నివాళి కార్యక్రమం నిర్వహించారు.
ఈ సందర్భంగా నగరపాలక సంస్థ కమిషనర్ చల్లా ఓబులేసు ప్రగడ కోటయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. చేనేత కార్మికుల హక్కులు, సంక్షేమం కోసం ప్రగడ కోటయ్య చేసిన విశిష్ట సేవలు చిరస్మరణీయమని ఆయన పేర్కొన్నారు. చేనేత రంగ అభ్యున్నతికి ఆయన అందించిన సేవలను గుర్తిస్తూ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఆయన జన్మదినాన్ని రాష్ట్ర పండుగగా నిర్వహించడం అభినందనీయమని అన్నారు.ప్రజాసేవకు అంకితభావంతో పనిచేసిన ప్రగడ కోటయ్య ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజ అభివృద్ధికి కృషి చేయాలని కమిషనర్ సూచించారు.ఈ కార్యక్రమంలో మేనేజర్ జునైద్, ఆర్వో క్రిస్టోఫర్, ఆర్ఐలు జి.ఎం. శ్రీకాంత్, సీనియర్ అసిస్టెంట్ నూర్ అహ్మద్‌తో పాటు నగరపాలక సంస్థ ఉద్యోగులు పాల్గొని ప్రగడ కోటయ్యకు ఘనంగా నివాళులర్పించారు.

# చేనేతోద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్యకు ఘన నివాళి

## చేనేత కార్మికుల హక్కుల కోసం జీవితాంతం పోరాడిన మహానేత జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్







**కర్నూలు ప్రతినిధి (రిపబ్లిక్ న్యూస్ జూలై 26)**
చేనేత కార్మికుల హక్కుల పరిరక్షణ కోసం సత్యాగ్రహ పోరాటాలు సాగించి, వారి సంక్షేమానికే జీవితాన్ని అంకితం చేసిన మహోన్నత నాయకుడు, చేనేతోద్యమ సూర్యుడు ప్రగడ కోటయ్య అని జాయింట్ కలెక్టర్ నూరుల్ ఖమర్ పేర్కొన్నారు. కలెక్టరేట్‌లోని మినీ కాన్ఫరెన్స్ హాల్‌లో ప్రగడ కోటయ్య జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి జాయింట్ కలెక్టర్ నివాళులర్పించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, స్వదేశీ ఉద్యమంలో చేనేతకు విశేష ప్రాధాన్యం ఉండేదని, బ్రిటిష్ పాలనలో భారతదేశం నుంచి పత్తిని తక్కువ ధరలకు తీసుకెళ్లి విదేశాల్లో వస్త్రాలు తయారు చేసి మళ్లీ అధిక ధరలకు భారత్‌లో విక్రయించేవారని గుర్తు చేశారు. ఈ పరిస్థితులను మార్చాలనే సంకల్పంతో స్వదేశీ ఉద్యమం రూపుదిద్దుకుందని, ఆ ఉద్యమంలో ప్రగడ కోటయ్య చేసిన సేవలు చిరస్మరణీయమని తెలిపారు.
ఒకప్పుడు దేశంలో 50 నుంచి 60 శాతం మంది ప్రజలు చేనేత వస్త్రాలనే వినియోగించేవారని, ప్రస్తుతం యంత్రాల ద్వారా తయారయ్యే వస్త్రాల వినియోగం పెరిగిందన్నారు. అయినప్పటికీ గత పదేళ్లలో ప్రజల్లో చేనేత వస్త్రాల పట్ల అవగాహన, ఆదరణ గణనీయంగా పెరిగిందని చెప్పారు. ముఖ్యంగా మధ్యతరగతి, ఉన్నత వర్గాల్లో చేతితో నేసిన చేనేత వస్త్రాలకు ప్రత్యేక గుర్తింపు లభిస్తోందన్నారు.
మార్కెట్ అవసరాలకు అనుగుణంగా చేనేత కార్మికులు నూతన డిజైన్లు, ఆధునిక నమూనాలతో వస్త్రాలను రూపొందించాలని సూచించారు. యువతను ఆకట్టుకునే విధంగా ఫ్యాషన్ డిజైన్లు, ఆధునిక శైలులను చేనేత ఉత్పత్తుల్లో ప్రవేశపెడితే విస్తృత ఆదరణ లభిస్తుందన్నారు. చేనేత ఉత్పత్తుల మార్కెటింగ్‌లో ప్రభుత్వం, పౌర సమాజ సంస్థలు కలిసి పనిచేయాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.
ఢిల్లీ, ముంబై, హైదరాబాద్ వంటి మహానగరాల్లో చేనేత ఉత్పత్తులకు మంచి డిమాండ్ ఉందని, అదే స్థాయిలో చిన్న పట్టణాల్లోనూ చేనేత వినియోగాన్ని ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. ప్రజల్లో వినియోగ ధోరణి పెరిగితే చేనేత ఉత్పత్తుల డిమాండ్ కూడా సహజంగానే పెరుగుతుందని చెప్పారు.
ఎమ్మిగనూరు సహా జిల్లాలో తయారయ్యే చేనేత ఉత్పత్తులకు భౌగోళిక గుర్తింపు (జి.ఐ. ట్యాగ్) సాధించేందుకు చర్యలు చేపట్టాలని సూచించారు. జి.ఐ. ట్యాగ్ లభిస్తే ఆయా ఉత్పత్తులకు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపు లభిస్తుందని తెలిపారు. మార్కెట్‌లో ఏ డిజైన్లకు అధిక డిమాండ్ ఉందో అధ్యయనం చేసి, చేనేత కార్మికులకు తగిన శిక్షణ అందించాలని చేనేత శాఖ అధికారులకు సూచించారు.
అనంతరం కర్నూలు, నంద్యాల జిల్లాలకు చెందిన ప్రముఖ సీనియర్ చేనేత కార్మిక నాయకులను జాయింట్ కలెక్టర్ ఘనంగా సన్మానించారు. చేనేత రంగానికి వారు అందించిన విశిష్ట సేవలను గుర్తిస్తూ శాలువాలు కప్పి, జ్ఞాపికలు అందజేసి గౌరవించారు.
ఈ కార్యక్రమంలో చేనేత శాఖ సహాయ సంచాలకులు నాగరాజు, సెట్కూర్ సీఈవో వేణుగోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# శిథిల భవనంలో సబ్‌కోర్టు నిర్వహణపై ప్రజల ఆందోళన

**ఎమ్మిగనూరు, జూలై, 26, (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
ఎమ్మిగనూరు పట్టణంలోని శిథిలావస్థకు చేరుకున్న పాత తహసీల్దార్ కార్యాలయ భవనంలో సబ్‌కోర్టును నిర్వహించేందుకు అనుమతి ఇవ్వడంపై స్థానిక ప్రజలు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. దాదాపు వందేళ్ల చరిత్ర కలిగిన ఈ భవనాన్ని గతంలో రెవెన్యూ శాఖ అధికారులు అసురక్షితమని గుర్తించి తహసీల్దార్ కార్యాలయాన్ని కొత్త భవనానికి తరలించిన విషయం తెలిసిందే.అయితే అదే శిథిలమైన భవనంలో సబ్‌కోర్టు నిర్వహణకు మున్సిపల్ కమిషనర్, టౌన్ ప్లానింగ్ అధికారులు అనుమతి ఇవ్వడంపై ప్రజలు ప్రశ్నలు లేవనెత్తుతున్నారు. భవనం పైకప్పు నుంచి కాంక్రీట్ ముక్కలు ఊడిపడటం, ఇనుప రాడ్లు బయటకు కనిపించడం, గోడల్లో భారీ పగుళ్లు ఏర్పడటం వల్ల ఎప్పుడైనా భవనం కూలిపోయే ప్రమాదం ఉందని




స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.
ప్రతిరోజూ కోర్టుకు వచ్చే న్యాయవాదులు, కోర్టు సిబ్బంది, వ్యాజ్యదారులు, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లే అవకాశం ఉందని పేర్కొంటూ, ప్రమాదం జరిగిన తర్వాత స్పందించడం కంటే ముందుగానే చర్యలు తీసుకోవాలని వారు కోరుతున్నారు.ఈ నేపథ్యంలో ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని అర్హత కలిగిన నిర్మాణ



నిపుణులతో భవనానికి సమగ్ర స్ట్రక్చరల్ సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని ప్రజలు విజ్ఞప్తి చేశారు. భవనం వినియోగానికి అనర్హమని తేలితే వెంటనే సబ్‌కోర్టును సురక్షితమైన భవనానికి తరలించి, శాశ్వత పరిష్కారంగా కొత్త కోర్టు భవనాన్ని నిర్మించాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# చారిత్రక వారసత్వాన్ని ప్రతి ఒక్కరూ సందర్శించాలి: జడ్జి బాబు నాయక్

## గుత్తి కోట చరిత్ర పుస్తకాన్ని జడ్జి కి అందజేసిన విజయభాస్కర్ చౌదరి

**గుత్తి, జూలై 26:( లపబ్లిక్ న్యూస్)**
గుత్తి కోట చారిత్రక వైభవం, నిర్మాణ శైలి, సహజ రక్షణ వ్యవస్థను చూసి అనంతపురం నాల్గవ అదనపు జిల్లా జడ్జి శ్రీ బాబు నాయక్ ప్రశంసలు కురిపించారు. కుటుంబ సభ్యులతో కలిసి ఆదివారం గుత్తి కోటను సందర్శించిన ఆయనకు గుత్తి కోట సంరక్షణ సమితి వ్యవస్థాపక అధ్యక్షుడు చౌదరి విజయభాస్కర్ ఫిరంగుల ప్రాంగణంలో ఘన స్వాగతం పలికారు.
సందర్శనలో భాగంగా జడ్జి బాబు నాయక్ కుటుంబ సభ్యులతో కలిసి కోట దిగువన ఉన్న బ్రిటిష్ సిమెట్రీలోని సర్ థామస్ మన్రో సమాధి, బ్రిటిష్ జడ్జి బ్ర్యూస్ సమాధి, గుర్రపు శాల, రాణి మహల్‌తో పాటు కోటలోని పలు చారిత్రక కట్టడాలను పరిశీలించారు. కోట నిర్మాణ విశిష్టత, శిల్పకళ, చారిత్రక ప్రాధాన్యంపై చౌదరి విజయభాస్కర్ సమగ్రంగా వివరించారు. వివిధ రాజవంశాల పాలనలో గుత్తి కోటకు ఉన్న వ్యూహాత్మక ప్రాధాన్యం, చారిత్రక నేపథ్యాన్ని వివరించడంతో జడ్జి



ఆసక్తిగా తెలుసుకున్నారు.
ఈ సందర్భంగా విజయభాస్కర్ కోటలో ఉపయోగించిన ఫిరంగి నమూనాను, తాను రచించిన "గుత్తి కోట చరిత్ర" పుస్తకాన్ని జడ్జి బాబు నాయక్‌కు అందజేశారు. పుస్తకాన్ని పరిశీలించిన జడ్జి రచయితను అభినందిస్తూ, చారిత్రక వారసత్వాన్ని భావితరాలకు పరిచయం చేసే ఇటువంటి ప్రయత్నాలు అభినందనీయమని పేర్కొన్నారు.
అనంతరం జడ్జి బాబు నాయక్ మాట్లాడుతూ, గుత్తి కోటలోని బురుజులు శత్రువుల కదలికలను దాదాపు 50 కిలోమీటర్ల దూరం నుంచే గమనించేలా నిర్మించడం అప్పటి ఇంజినీరింగ్ నైపుణ్యానికి నిదర్శనమని కొనియాడారు. కోటలోని సహజ వాతావరణం, చారిత్రక నిర్మాణాలు, వారసత్వ సంపద ప్రతి సందర్శకుడిని ఆకట్టుకునేలా ఉన్నాయని చెప్పారు. ఇలాంటి గొప్ప చారిత్రక కట్టడాలను ప్రతి ఒక్కరూ సందర్శించి వాటి విశిష్టతను తెలుసుకోవాలని సూచించారు.
ఈ కార్యక్రమంలో గుత్తి సబ్‌ఇన్‌స్పెక్టర్ అమీర్ ఖాన్, గుత్తి కోట సంరక్షణ సమితి గౌరవ సలహాదారు గుత్తి కోట బాబా సాహెబ్, సమితి సోషల్ మీడియా కన్వీనర్ శివ, సభ్యులు రఘు, గుత్తి పోలీసులు, పురావస్తు శాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# రూ.1.60 కోట్ల నూతన భవనాల ప్రారంభోత్సవం

## రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

## కస్తూరిబా కళాశాలకు రూ.50 వేల విరాళం

**అనంతపురం/ రాప్తాడు, జూలై 26,(రిపబ్లిక్ న్యూస్):**
కూటమి ప్రభుత్వంలో ప్రభుత్వ విద్యాసంస్థల్లో చేరేందుకు విద్యార్థులు పోటీ పడే పరిస్థితి వచ్చిందని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత అన్నారు. అనంతపురం రూరల్ పరిధిలోని కురుగుంట గ్రామ సమీపంలో కస్తూరీబా గాంధీ బాలికల జూనియర్ కళాశాల నూతన భవనాల ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆమె పాల్గొన్నారు. కళాశాలకు వచ్చిన ఎమ్మెల్యే సునీతకు విద్యార్థులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు ఘన స్వాగతం పలికారు. 1కోటి 60లక్షల ఏ.డబ్ల్యు.పి నిధులతో నిర్మించిన కళాశాల నూతన భవనాలను ప్రారంభించారు. అనంతరం తరగతి గదులు, టాయిలెట్స్, కంప్యూటర్ ల్యాబ్, సైన్స్ లాబ్ ను పరిశీలించారు. విద్యార్థినులతో కలిసి గ్రూప్ ఫోటో దిగారు. కస్తూర్బా పాఠశాలలో అభివృద్ధి పనులకు 50వేల రూపాయలు విరాళం అందించారు.

**చదువుకునే పుస్తకాల పై జగన్ రెడ్డి బొమ్మలు**
కళాశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో 5గురుకుల జూనియర్ కళాశాలల్ని తీసుకొచ్చినట్లు చెప్పారు. అంతేకాకుండా అత్యాధునిక సౌకర్యాలు ఏర్పాటు చేశామని, ఈ కళాశాలల్లో చేరెందుకు విపరీతమైన పోటీ ఉందని అన్నారు. తమ వద్దకు వచ్చి ఫలానా కళాశాల, పాఠశాలలో చేరేందుకు సిఫార్సు చేయమని అడిగే పరిస్థితి



వచ్చిందన్నారు. దీనికి ప్రధానమైన కారణం విద్యాశాఖ మంత్రిగా నారా లోకేష్ తీసుకొచ్చిన మార్పులు అని అన్నారు. గతంలో పిల్లల చదువుకునే పుస్తకాలు, చివరికి బెల్టుల మీద కూడా జగన్ రెడ్డి బొమ్మ వేసుకున్నాడని విమర్శలు చేశారు. అందుకే అలాంటి వాటికి తావు లేకుండా సర్వేపల్లి రాధాకృష్ణ, డొక్కా సీతమ్మ వంటి గొప్ప వారి పేర్లతో పథకాలు అమలు చేస్తున్నారన్నారు. గతంలో కంటే నాణ్యమైన విద్యా కిట్లు అందజేస్తున్నారన్నారు. విద్యా సంస్థల్లో ఎక్కడా రాజకీయాలకు తావు లేకుండా మంత్రి నారా లోకేష్ చర్యలు తీసుకున్నారన్నారు.

**దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం**
తల్లికి వందనం ఇంట్లో ఎంతమంది పిల్లలు ఉన్నా అందరికీ అందుతోందని ఎమ్మెల్యే సునీత అన్నారు. ఈరోజు ఏ విద్యార్థి ఇంట చూసిన సంతోషం కనిపిస్తోందని ఏ తల్లిని అడిగినా ఆనందం వ్యక్తం చేస్తున్నారని అన్నారు. రూ.1.70కోట్లతో ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో, రూ.2.50 కోట్లతో కస్తూరీబా





గాంధీ బాలికల గురుకుల పాఠశాల, జూనియర్ కళాశాలలో అభివృద్ధి కార్యక్రమాలు చేసినట్లు వివరించారు. అంతేకాకుండా ప్రతి విద్యా సంస్థలకు సోలార్ ఏర్పాటు చేశారని వేడి నీరు అందుతోందన్నారు. మరోవైపు పాఠశాలల్లో దొడ్డు బియ్యం స్థానంలో నాణ్యమైన సన్న బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. జూనియర్ కళాశాలలో కూడా మధ్యాహ్న భోజనం అమలు చేస్తున్నారన్నారు. ప్రభుత్వం ఇన్ని మంచి కార్యక్రమాలు చేసినప్పుడు విద్యార్థులు కూడా క్రమశిక్షణగా చదువుకొని ఉన్నత స్థానానికి వెళ్లాలని ఎమ్మెల్యే సునీత సూచించారు.

# ప్రజా సంక్షేమం, సామాజిక అభివృద్ధిపై విస్తృత చర్చ





**ఎమ్మిగనూరు, జూలై 26 (ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** ఎమ్మిగనూరు పట్టణంలోని మాజీ ఎంపీ, వైఎస్సార్సీపీ కర్నూలు పార్లమెంట్ సమన్వయకర్త శ్రీమతి బుట్టా రేణుక కార్యాలయంలో బుట్టా ఫౌండేషన్ అధినేత, ప్రముఖ పారిశ్రామికవేత్త శ్రీ బుట్టా శివ నీలకంఠను రాయలసీమ ఎరుకల సంఘం ఇంచార్జ్, ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఆమ్ ఆద్మీ పార్టీ ఇంచార్జ్ శ్రీ ఎరుకల జగన్నాథ్ ఈరన్న మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ కార్యక్రమానికి ఎమ్మిగనూరు మున్సిపల్ వైస్ చైర్మన్, వైఎస్సార్సీపీ నియోజకవర్గ యువజన విభాగ అధ్యక్షుడు డి. నజీర్ అహ్మద్ ఆధ్వర్యం వహించారు.

ఈ సందర్భంగా నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమం, వెనుకబడిన సామాజిక వర్గాల సాధికారత, యువతకు ఉపాధి, స్వయం ఉపాధి అవకాశాల కల్పన, సేవా కార్యక్రమాల విస్తరణ తదితర ప్రజాప్రయోజన అంశాలపై ఇరువురు సుదీర్ఘంగా చర్చించి అభిప్రాయాలు పంచుకున్నారు.

బుట్టా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్య, వైద్యం, సామాజిక సేవ, ఆపదలో ఉన్న కుటుంబాలకు అండగా నిలిచే కార్యక్రమాలు నిరంతరం కొనసాగుతున్నాయని, ప్రజలకు మరింత చేరువయ్యే విధంగా సేవా కార్యక్రమాలను విస్తరించాలనే సంకల్పాన్ని శ్రీ బుట్టా శివ నీలకంఠ వ్యక్తం చేశారు.

ఎరుకల జగన్నాథ్ ఈరన్న మాట్లాడుతూ, వెనుకబడిన వర్గాల అభ్యున్నతి కోసం బుట్టా ఫౌండేషన్ చేపడుతున్న సేవా కార్యక్రమాలు అభినందనీయమని పేర్కొన్నారు. ప్రజా సమస్యల పరిష్కారం, సామాజిక సంక్షేమం, సమాజాభివృద్ధి కోసం అందరూ సమన్వయంతో పనిచేయాలని పిలుపునిచ్చారు.

ఈ కార్యక్రమంలో వైఎస్సార్సీపీ పట్టణ అధ్యక్షుడు కామర్తి నాగేశప్ప, ప్రధాన కార్యదర్శులు గడ్డం అంజి, గుడికల్ అల్తాఫ్, పట్టణ కార్యదర్శి గురువ మా భాష, 15వ వార్డ్ ఇంచార్జ్ సయ్యద్ ఫయాజ్, రాష్ట్ర సాంస్కృతిక విభాగ సంయుక్త కార్యదర్శి కాశిరెడ్డి, బీసీ సెల్ జిల్లా ఉపాధ్యక్షుడు దొరబాబు నాయుడుతో పాటు బోయ వీరాంజనేయులు, బోయ శ్రీనివాసులు, గంజహళ్లి నరసింహాచారి, ప్రహ్లాద్, కడివెల్ల రాజారెడ్డి, ఆదిల్ ఖాన్, దేవేంద్ర, గణేష్, అశోక్, సంతోష్, డేవిడ్, భీమేష్, సైఫుల్లా, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# బీజేపీ బూత్ స్థాయి బలోపేతమే లక్ష్యం

**గుత్తిలో బీజేపీ అర్బన్, రూరల్ కార్యవర్గ సమావేశం - కమిటీల బలోపేతంతో ప్రజల్లోకి పార్టీ: నాయకుల పిలుపు**




**గుత్తి, జూలై 26: (రిపబ్లిక్ న్యూస్)** భారతీయ జనతా పార్టీ గుత్తి అర్బన్, రూరల్ మండల కార్యవర్గ సమావేశం ఆదివారం గుత్తి ఆర్అండ్‌బీ బంగ్లాలో నిర్వహించారు. రూరల్ మండల అధ్యక్షుడు పాలమూరి బాబయ్య రాయల్, అర్బన్ మండల అధ్యక్షుడు బీసీ వెంకప్ప ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశానికి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు, గుత్తి అర్బన్ ఇన్‌చార్జి దేవిరెడ్డి లక్ష్మీదేవి, జిల్లా ఉపాధ్యక్షుడు, రూరల్ ఇన్‌చార్జి పాంశెట్టి నాగరాజు, గుంతకల్ అసెంబ్లీ ఇన్‌చార్జి కొలిమి రామాంజనేయులు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా దేవిరెడ్డి లక్ష్మీదేవి మాట్లాడుతూ అర్బన్ మండల కమిటీ విధివిధానాలు, శక్తి కేంద్రాలు, పోలింగ్ బూత్‌ల నిర్వహణ, పార్టీ సంస్థాగత నిర్మాణంపై కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలో గత 12 ఏళ్లుగా అమలవుతున్న అభివృద్ధి, సుపరిపాలన కార్యక్రమాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని పిలుపునిచ్చారు.

జిల్లా ఉపాధ్యక్షుడు పాంశెట్టి నాగరాజు మాట్లాడుతూ గ్రామస్థాయి నుంచి బూత్ స్థాయి వరకు పార్టీని మరింత బలోపేతం చేయడంలో ప్రతి కార్యకర్త కీలక పాత్ర పోషించాలని సూచించారు. మండల కమిటీల సమన్వయంతో ప్రజా సమస్యలపై పోరాడుతూ పార్టీ విస్తరణకు కృషి చేయాలని కోరారు. గుంతకల్ అసెంబ్లీ ఇన్‌చార్జి కొలిమి రామాంజనేయులు పార్టీ భవిష్యత్ కార్యాచరణ, సంస్థాగత బలోపేతంపై నాయకులకు సూచనలు చేశారు.

ఈ సందర్భంగా మండల అధ్యక్షుడు పాలమూరి బాబయ్య రాయల్ ఆధ్వర్యంలో గుత్తి మండలం బస్నేపల్లి గ్రామానికి చెందిన భాస్కర్, తిమ్మప్ప, సుధలను బీజేపీలో చేర్చుకున్నారు. వారికి పార్టీ కండువాలు కప్పి నాయకులు ఘనంగా ఆహ్వానించారు. కొత్తగా చేరిన వారు పార్టీ సిద్ధాంతాలకు అనుగుణంగా ప్రజాసేవలో పనిచేయాలని నాయకులు ఆకాంక్షించారు.

ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శులు నూర్ హసన్ భాష, చామంతుల ప్రేమ్‌కుమార్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు డీబీ రంగరాజు, జిల్లా కార్యదర్శులు కవితా శర్మ, బల్క నారాయణరెడ్డి, జిల్లా విపత్తుల నిర్వహణ సెల్ కన్వీనర్ మూలింటి బాలకృష్ణ, టీచర్స్ సెల్ కన్వీనర్ డాక్టర్ వెంకటేశ్వరరెడ్డి, పబ్లిసిటీ అండ్ ప్రింటింగ్ జిల్లా కన్వీనర్ రొయ్యల నారాయణ, జాతీయ సభ్యత్వ అభియాన్ జిల్లా కన్వీనర్ ఆకుల శ్రీనివాస్, కిసాన్ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు మోహన్‌రెడ్డి, మైనార్టీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కరీం, జిల్లా కార్యవర్గ సభ్యుడు నాగేపల్లి లక్ష్మయ్య, బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి బండారి లక్ష్మణ్ గౌడ్, మాజీ మండల అధ్యక్షుడు పాలమూరి చంద్రశేఖర్‌తో పాటు వివిధ మోర్చాల నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# డా. కౌసల్యకు ఉమెన్ ఐకాన్ అవార్డు




**అనంతపురం సాహిత్యం, జూలై 26,( రిపబ్లిక్ న్యూస్):** ప్రముఖ నృత్య గురువు, కళాకారిణి డా. దేవరకొండ కౌసల్యకు అంతర్జాతీయ స్థాయి ‘ఉమెన్ ఐకాన్ అవార్డు2026‘ లభించింది. కళాసేవ, శాస్త్రీయ నృత్య బోధన రంగాల్లో ఆమె అందిస్తున్న విశిష్ట సేవలను గుర్తించి ఉమెన్ వరల్డ్ రికార్డ్స్ అండ్ అవార్డ్స్ ఆఫ్ ఇంటర్నేషనల్ సంస్థ ఈ పురస్కారాన్ని ప్రకటించింది. సంస్థ ప్రతినిధి, ఎడిటర్ మీను జిందాల్ జూలై 12న అవార్డును అధికారికంగా ప్రకటించారు. అనంతపురం నగరం ద్వారకా నగర్ లో ఉన్న శ్రీ త్యాగరాజ సంగీత సభ ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 11:30 గంటలకు అధ్యక్షులు బుగ్గయ్య చౌదరి చేతిమీదుగా డాక్టర్ దేవరకొండ కౌసల్య ఉమెన్ ఐకాన్ అవార్డును అందుకున్నారు.

**సాంప్రదాయ కళలపై ఆమె చేస్తున్న సేవలు ఆదర్శనీయం**

డా. కౌసల్య ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఓం సంగీత నృత్య కొలాట శిక్షణ సంస్థతో పాటు శ్రీ త్యాగరాజ సంగీత సభ సహకారంతో ఈ వేసవిలో అనేక మంది విద్యార్థులకు ఉచితంగా కూచిపూడి నృత్యం, కొలాటంలో శిక్షణ అందించి వారి ప్రతిభను వెలికితీసినందుకు ఈ గౌరవం దక్కింది. అవార్డు సందర్భంగా శ్రీ త్యాగరాజ సంగీత సభ ప్రధాన వ్యవస్థాపకులు జ్ఞానేశ్వరరావు, అధ్యక్షుడు బుగ్గయ్య చౌదరి, కార్యదర్శి ప్రభావతి, సభ్యులు లతా శ్యామ్, హరికృష్ణ, బాషా, రఘునాథ్ తదితరులు డా. కౌసల్యను అభినందించారు. సాంప్రదాయ కళల పరిరక్షణ, యువతలో నృత్యంపై ఆసక్తి పెంపొందించడంలో ఆమె చేస్తున్న సేవలు ఆదర్శనీయమని కొనియాడారు. సంగీత, నృత్యాభిమానులు, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు ఆమెకు శుభాకాంక్షలు తెలిపారు.







# గురు రాజా ఇంటర్నేషనల్ స్కూల్లో ముగిసిన సీనియర్, సబ్ జూనియర్స్ బాల్ బ్యాడ్మింటన్ పోటీలు

**పోటీలను ప్రారంభించిన జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి**




**నంద్యాల జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :** స్థానిక నంద్యాల జిల్లా గోస్పాడు మండలంలోని బాబా నగర్ సమీపంలోని గురురాజా ఇంటర్నేషనల్ స్కూల్ క్రీడా ప్రాంగణంలో సీనియర్ స్త్రీ పురుషుల, సబ్ జూనియర్స్ బాలబాలికల జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఎంపిక పోటీలు ఘనంగా ముగిసాయి. సీనియర్ స్త్రీ పురుషుల, సబ్ జూనియర్స్ బాలబాలికల జిల్లా స్థాయి బాల్ బ్యాట్మెంటన్ ఎంపిక పోటీలను జిల్లా బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ చైర్మన్ షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. పోటీలను గురు రాఘవేంద్ర విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి తిలకించి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. అనంతరం జిల్లా స్థాయి చాంపియన్షిప్ పోటీలకు ఎంపికైన క్రీడాకారులను అభినందించారు. జిల్లాస్థాయి ఎంపిక పోటీల్లో సుమారు 600 జట్ల క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లాలో బాల్ బ్యాడ్మింటన్ క్రీడకు ఖ్యాతి వచ్చేందుకే పోటీలను నిర్వహిస్తున్నామని తెలిపారు. క్రీడాకారులకు అవసరమైన శిక్షణ అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామని తెలిపారు జిల్లా స్థాయిలో ఎంపికైన క్రీడాకారులు ఆగస్టు నెల 4 నుంచి 6 వరకు నెల్లూరు జిల్లా ఛాంపియన్షిప్లో పాల్గొంటారని చెప్పారు. జిల్లా స్థాయి చాంపియన్షిప్ పోటీల్లో క్రీడాకారులు సత్తా చాటి పతకాలు సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బాల్ బ్యాడ్మింటన్ అసోసియేషన్ సభ్యులు బాబు, సురేష్, శివారెడ్డి, డిపి రాజు, పీడీ, పిఈటీలు పాల్గొన్నారు.

# మెగా యూత్ ఫోర్స్ జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బ్రహ్మయ్య బాధ్యతల స్వీకారం

**చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌లో ఘనంగా నియామక కార్యక్రమం**

**సేవా కార్యక్రమాలే లక్ష్యం: బోయగడ్డ బ్రహ్మయ్య**




**గుత్తి,జూలై 26:( రిపబ్లిక్ న్యూస్)** మెగా యూత్ ఫోర్స్ అనంతపురం జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బోయగడ్డ బ్రహ్మయ్య బాధ్యతలు స్వీకరించారు. హైదరాబాద్‌లోని చిరంజీవి ఐ అండ్ బ్లడ్ బ్యాంక్‌లో ఆదివారం నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో ఈ నియామక ప్రక్రియ జరిగింది. మెగా యూత్ ఫోర్స్ వ్యవస్థాపక అధ్యక్షురాలు సుస్మిత కొణిదెల, జాతీయ కన్వీనర్ బాబీ యెడిద, రాష్ట్ర, జిల్లా కమిటీ సభ్యుల సమక్షంలో బ్రహ్మయ్యకు నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఆయనకు నాయకులు అభినందనలు తెలియజేస్తూ, యువతను సేవా కార్యక్రమాల వైపు నడిపించేలా కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా బోయగడ్డ బ్రహ్మయ్య మాట్లాడుతూ, మెగా యూత్ ఫోర్స్ వంటి సేవా సంస్థలో అనంతపురం జిల్లా జాయింట్ కన్వీనర్‌గా బాధ్యతలు చేపట్టడం తనకు గర్వకారణమని అన్నారు. తనపై విశ్వాసం ఉంచి బాధ్యతలు అప్పగించిన వ్యవస్థాపక అధ్యక్షురాలు సుస్మిత కొణిదెల, జాతీయ కన్వీనర్ బాబీ యెడిదకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతపురం జిల్లాలో మెగా యూత్ ఫోర్స్‌ను గ్రామస్థాయి వరకు బలోపేతం చేయడంతో పాటు రక్తదాన శిబిరాలు, సామాజిక సేవా కార్యక్రమాలు, యువత సంక్షేమానికి సంబంధించిన కార్యక్రమాలను విస్తృతంగా నిర్వహించేందుకు కృషి చేస్తానని బ్రహ్మయ్య పేర్కొన్నారు. సేవా కార్యక్రమాల్లో ప్రతి కార్యకర్తను భాగస్వామ్యం చేస్తూ సంస్థ ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మెగా యూత్ ఫోర్స్ రాష్ట్ర, జిల్లా నాయకులు, కమిటీ సభ్యులు, మెగా అభిమానులు, కార్యకర్తలు పాల్గొని బోయగడ్డ బ్రహ్మయ్యకు శుభాకాంక్షలు తెలిపారు.

# పాలరేవుగడ్డ బాలమురుగన్ స్వామి దేవాలయం గర్భగుడిలో నాగ పాము



**రామకుప్పం మండలం జూలై 26 రిపబ్లిక్ న్యూస్** రామకుప్పం మండలం బాల గ్రామంలో పాలు రేవు గడ్డ బాలమురుగన్ స్వామి దేవాలయంలో ఈరోజు అనగా నాగసర్భం దేవుని రూపంలో ప్రజలందరికీ కనపడిసినది ఈరోజు గ్రామ ప్రజలందరూ బాలమురుగన్ స్వామి దేవాలయము దగ్గర విచిత్రంగా జనాభా సంఖ్య సూచించారు ఇటువంటి నాగసర్భరాలు ఎక్కడో ఒక అక్కడక్కడ బల్ల గ్రామ ప్రజలందరూ చాలా సంతోషంగా దేవున్ని పూజా కార్యక్రమం చేసి ఇందులో గ్రామస్తులందరూ పాల్గొన్నారు

# ఘనంగా సాయిబాబా విగ్రహం ఆవిష్కరణ

**ఆవిష్కరణ చేసిన ఎమ్మెల్యే బండారు శ్రావణి**



**అనంతపురం/శింగనమల, జూలై 26,(రిపబ్లిక్ న్యూస్):** శింగనమల నియోజకవర్గంలోని బుక్కరాయసముద్రం చెరువు కట్టపై ప్రతిష్ఠాత్మకంగా ఏర్పాటు చేసిన 23 అడుగుల సజీవ శిల్ప శ్రీ షిరిడి సాయిబాబా విగ్రహాన్ని ఆదివారం ఎమ్మెల్యే బండారు శ్రావణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులతో కలిసి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సజీవ శిల్పాల రూపకర్త రాజేష్ అత్యంత అద్భుతమైన నైపుణ్యంతో సాయిబాబా విగ్రహాన్ని రూపొందించారని కొనియాడారు. షిరిడి తర్వాత భక్తులను విశేషంగా ఆకట్టుకునే స్థాయిలో సజీవ శిల్ప రూపంలో సాయిబాబా విగ్రహం బుక్కరాయసముద్రంలో ప్రతిష్ఠించడం ఈ ప్రాంతానికి గర్వకారణమని పేర్కొన్నారు. ఈ పుణ్యక్షేత్రం భవిష్యత్తులో ఆధ్యాత్మిక కేంద్రంగా అభివృద్ధి చెంది భక్తులను విశేషంగా ఆకర్షిస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. అనంతరం నిర్వహించిన లక్ష్మీ పూజగోరింటాకు మహోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. లింగాష్టకం, దేవీ ఖడ్గమాల, శ్రీ షిరిడి సాయిబాబా చాలీసా, అష్టలక్ష్మీ స్తోత్రం తదితర పారాయణాల్లో భక్తులతో కలిసి పాల్గొన్నారు. రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో ఉండాలని సాయిబాబాను ప్రార్థించినట్లు తెలిపారు. కార్యక్రమంలో శ్రీ షిరిడి సాయినాథ్ సేవా సంఘం అధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, శాశ్వత గౌరవ అధ్యక్షుడు విజయనాథ్, ఇరిగేషన్ డీఈ రాజా, కన్వీనర్ లక్ష్మీనారాయణ, సింగిల్ విండో అధ్యక్షుడు కేసన్న, నాయకులు శ్రీరామ్ రెడ్డి, జీసీ బాబు, పొదరాళ్ల రవీంద్ర, ఓబుళపతి తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో సాయిబాబా భక్తులు హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# గుత్తి కోటలో ఎల్లమ్మ అమ్మవారిని దర్శించుకున్న వైఎస్సార్‌సీపీ నేత గంటా నరహరి



**గుత్తి, జూలై 26:( రిపబ్లిక్ న్యూస్)**గుత్తి కోటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ దేవి ఆలయంలో బోనాల ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి, అధికార ప్రతినిధి గంటా నరహరి ఆదివారం ఆలయాన్ని సందర్శించి అమ్మవారిని దర్శించుకున్నారు. అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించి రాష్ట్ర ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని, మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని ప్రార్థించారు. ఆలయ అర్చకులు గంటా నరహరికి పూర్ణకుంభ స్వాగతం పలికి, ప్రత్యేక ఆశీర్వచనం అందించారు. అనంతరం అమ్మవారి తీర్థప్రసాదాలను అందజేశారు.

ఈ సందర్భంగా గంటా నరహరి మాట్లాడుతూ, గుత్తి కోటలోని శ్రీ రేణుక ఎల్లమ్మ అమ్మవారు భక్తుల కొంగుబంగారమని, బోనాల ఉత్సవాలు సంప్రదాయబద్ధంగా నిర్వహించడం ఆనందదాయకమన్నారు. ఇలాంటి ఆధ్యాత్మిక వేడుకలు ప్రజల్లో భక్తిభావాన్ని, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు, వైఎస్సార్‌సీపీ నాయకులు, కుల్లాయి బాబు, అశోక్, ప్రవీణ్, రమేష్, కార్యకర్తలు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గడపగడపకు ప్రభుత్వ సంక్షేమం

## క్షేత్రస్థాయి నుండి పార్టీ పటిష్టం. -ముక్కా రూపానందరెడ్డి.










**రైల్వే కోడూరు జూలై 26 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రాష్ట్రంలో చేపట్టిన అభివృద్ధి పథకాలు ప్రజా సంక్షేమం ను గడపగడపకు తీసుకువెళ్లి ప్రజలకు అర్థమయ్యేలా తెలియజేయాలని, కూడా చైర్మన్, రైల్వేకోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు ముక్కా రూపా నందరెడ్డి నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులకు నాయకులకు కార్యకర్తలకు పిలుపునిచ్చారు, రైల్వేకోడూరు మండలం రాఘవ రాజాపురం టీడీపీ పార్టీ కార్యాలయంలో ఆదివారం జరిగిన నాయకులు కార్యకర్తలు ఆయన ప్రసంగించారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీని క్షేత్రస్థాయి నుండి పటిష్ట పరచాలని అందుకు ప్రతి నాయకుడు ప్రతి కార్యకర్త శక్తివంచన లేకుండా పనిచేయాలని,పార్టీ బాగుంటేనే కార్యకర్త నాయకుడు అందరూ బాగుంటారని తద్వారా ప్రభుత్వం మంచి పాలన ప్రజలకు అందించగలమని ఆయన స్పష్టం చేశారు,

ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకెల్లి ప్రజలకు అర్థమయ్యేలా విస్తృత ప్రచారం ఇంటింటికి తెలియజేయాలన్నారు,

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం శ్రమకోర్చి ప్రజాక్షేమం దృష్ట్యా అమలు చేస్తున్న సూపర్ సిక్స్ సూపర్ పథకాలు ఇతరత్రా సంక్షేమ పథకాల అన్నింటిని గడపగడపకు నాయకులు కార్యకర్తలు తీసుకెళ్లాలన్నారు

ఈ కార్యక్రమం టిడిపి రైల్వేకోడూరు అధ్యక్షుడు ముక్కా రూపానంద రెడ్డి, ఆయన తనయుడు తెలుగుదేశం పార్టీ రైల్వేకోడూరు నియోజకవర్గ యువ నాయకుడు ముక్కా సాయి వికాస్ రెడ్డి అధ్యక్షతన ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగింది,

నియోజకవర్గ పరిధిలోని ఐదు మండలాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులు, ప్రజాప్రతినిధులు, మండల అధ్యక్షులు కార్యకర్తలు భారీ సంఖ్యలో సమావేశానికి హాజరయ్యారు,ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలపై ప్రజల్లో విస్తృతంగా అవగాహన కల్పించాలని, ప్రభుత్వం చేపడుతున్న ప్రతి మంచి కార్యక్రమం ప్రతి కుటుంబానికి చేరేలా పార్టీ శ్రేణులు గడపగడపకు వెళ్లి ప్రజలతో మమేకం కావాలని, ప్రజల సమస్యలను తెలుసుకుని వాటి పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. పార్టీ బలోపేతానికి ప్రతి కార్యకర్త బాధ్యతతో పనిచేయాలని, బూత్ స్థాయి నుంచి పార్టీని మరింత పటిష్టం చేయాలని, రాబోయే కార్యక్రమాలను సమన్వయంతో విజయవంతం చేయాలని దిశానిర్దేశం చేశారు.సమావేశంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల ప్రచారం, గడపగడపకు ప్రభుత్వ కార్యక్రమాల నిర్వహణ, నియోజకవర్గంలో చేపట్టాల్సిన భవిష్యత్ కార్యక్రమాలు, పార్టీ సంస్థాగత బలోపేతం, ప్రజలకు మరింత చేరువయ్యే కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. ప్రజల విశ్వాసాన్ని మరింత బలపరిచే విధంగా ప్రతి నాయకుడు, ప్రతి కార్యకర్త క్షేత్రస్థాయిలో చురుకుగా పనిచేయాలని సమావేశంలో నిర్ణయించారు. .

ఈ కార్యక్రమంలో కోడూరు పట్టణ టిడిపి అధ్యక్షుడు చంద్రశేఖర్ రాజు వైకోట తెలుగుదేశం పార్టీ నాయకుడు బాలాజీ, బజారు సుబ్రమణ్యం, పార్టీ సీనియర్ నాయకులు యువ నాయకుడు కావుటూరు గజేంద్రనాయుడు పార్టీ నాయుకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హు అవుట్‌ఫిట్స్ నూతన షాప్ ప్రారంభించిన ముక్కా సాయి వికాస్ రెడ్డి.







**రైల్వే కోడూరు జూలై 26 రిపబ్లిక్ న్యూస్.**

రైల్వేకోడూరు పట్టణానికి చెందిన హర్షద్ ఆహ్వానం మేరకు ఉంగరాల నగర్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన అర్హు అవుట్‌ఫిట్స్ షాప్ ను రైల్వే కోడూరు తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడుముక్కా రూపానంద రెడ్డి తనయుడు యువనేత ముక్కా సాయి వికాస్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని షాపును ప్రారంభించారు,

షాప్ యజమాని హర్షద్ ఆహ్వానం మేరకు విచ్చేసిన సాయి వికాస్ రెడ్డికి ఘన స్వాగతం పలికారు అనంతరం సాయి వికాస్ రెడ్డికి శాలువా కప్పి ఘన సన్మానం చేశారు, షాపు ప్రారంబోత్సవ అనంతరం ముక్కా సాయి వికాస్ రెడ్డి మాట్లాడుతూ యువత వ్యాపార రంగంలో ముందుకు వచ్చి స్వయం ఉపాధి అవకాశాలను సృష్టించడం గొప్ప అభినందనీయమని అన్నారు. నాణ్యమైన దుస్తులను పరసమైన ధరలకు ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలనే లక్ష్యంతో ప్రారంభించిన అర్హు అవుట్‌ఫిట్స్ మంచి ఆదరణ పొందాలని, వ్యాపారం మరింత అభివృద్ధి చెందాలని ఆయన ఆకాంక్షించారు. స్థానిక యువ పారిశ్రామికవేత్తలకు తమ ముక్కా కుటుంబం ఎల్లప్పుడూ అండగా ఉంటుందని సాయి వికాస్ రెడ్డి తెలిపారు.షాప్ యజమాని హర్షద్ ముక్కా సాయి వికాస్ రెడ్డి గారికి ఘన స్వాగతం పలికి, ప్రారంభోత్సవానికి విచ్చేసినందుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం షాపులో ఏర్పాటు చేసిన వివిధ రకాల ఆధునిక వస్త్రాలను ముక్కా సాయి వికాస్ రెడ్డి గారు పరిశీలించి యాజమాన్యాన్ని అభినందించారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

# బోయకొండపై పోటెత్తిన భక్తజనం





**చౌడేపల్లి ప్రతినిధి జూలై 26 రిపబ్లిక్ న్యూస్**

ఆషాడమాసం ఆదివారం బోయకొండ శక్తి క్షేత్రంలో భక్తులు పోటెత్తారు రాష్ట్రం తో పాటు కర్ణాటక తమిళనాడు ల నుంచి ఉదయాన్నే అధిక సంఖ్యలో భక్తులు అమ్మవారి దర్శనార్థం కోసం క్యూ లైన్లలో వేచి ఉన్నారు. గంగాపురం నుంచి అమ్మవారి సన్నిధానం వరకు ఎక్కడ చూసినా భక్త జన సందోహం కనిపించింది రణభేరి గంగమ్మ ఆలయం నుంచి అమ్మవారి పుష్కరిణి వరకు ఎక్కడపడితే అక్కడ వాహనాలు ఆగిపోవడంతో ట్రాఫిక్కు తీవ్ర అంతరాయం వాటిలింది క్యూలైన్లు సన్నిధానం పెద్ద భోగం చిన్న భోగం కార్యాలయ సముదాయం వంటి ప్రాంతాలలో ఈవో ఉప కమిషనర్ ఏకాంబరం పర్యవేక్షించారు భక్తులకు ఎటువంటి ఆటంకం కలగకుండా తగు చర్యలు తీసుకున్నారు క్యూ లైన్ లలో పలు చోట్ల ప్రక్షాళన చేయడం వల్ల సాధారణ భక్తులకు అమ్మవారి దర్శన భాగ్యం సులభంగా జరిగింది ఆలయ పరిసర ప్రాంతాలు వాహన రాకపోకలు అంతరాయం వాటిల్లకుండా ఎస్సై చిన్న రెడ్డప్ప బందోబస్తు చర్యలు తీసుకున్నారు మదనపల్లి నుంచి పలువురు చిన్నారులు తరలివచ్చి అమ్మవారి ఆలయంలో కోలాటలు వేశారు. ఈ కార్యక్రమం యాత్రికులను అలరించింది ఆలయ అధికార అర్చక సిబ్బంది భక్తులకు సేవలు అందించారు.

# ఎస్సీ ఎస్టీ సప్లైన్ నిధులు విడుదల చేసి ఎస్సీ ఎస్టీలను ఆదుకోవాలి,

**రైల్వే కోడూరు జూలై 26 రిపబ్లిక్ న్యూస్.**

రాష్ట్ర ప్రభుత్వం చిత్తశుద్ధితో ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను విడుదల చేసి మానవ దృక్పథంతో వారిని ఆదుకోవాలని డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి కాలయ్య, రైల్వే కోడూరు సిపిఐ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు, రైల్వే కోడూరు మండలం సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆదివారం డి హెచ్ పి ఎస్ నియోజకవర్గ సమావేశం మోడీ శివయ్య అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి డి హెచ్ పి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి చిన్నం కాలయ్య. సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి జ్యోతి చిన్నయ్య పాల్గొన్నారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ దళిత కులాల వారు ఈ నియోజకవర్గంలో ఎంతోమంది డిగ్రీలు. పీజీలు. బీటెక్ కోర్సులు చదివి ఉద్యోగాలు రాక నిరుద్యోగ యువత ఉందని,



యువతకి ప్రభుత్వం ఎస్సీ ఎస్టీ సప్లైన్ నిధులను విడుదల చేస్తే నిరుపేద దళితులు ఎస్సీ కార్పొరేషన్ ద్వారా లోన్లు తెచ్చుకొని ఆ డబ్బులు ద్వారా ఏదో ఒక వ్యాపారం చేసుకుంటూ భార్య పిల్లలను పోషించుకుంటారని అన్నారు. ఇప్పటికైనా కూటమి ప్రభుత్వం లో ఉన్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు గమనించి ఎస్సీ ఎస్టీలకు ఎస్సీ కార్పొరేషన్ బడ్జెట్ నిధులు విడుదల చేసి దళితులను ఆదుకోవాలన్నారు. రైల్వే కోడూరు నియోజకవర్గం లో ఎస్సీ ఎస్టీ భూములను కబ్జా చేస్తున్నటువంటి భూకబ్జాదారులపై పోరాటాలకు సిద్ధమవుతామని అన్నారు. డి హెచ్ పి ఎస్ దళిత హక్కుల పోరాట సమితి ఆవిర్భావ సభ ను తిరుపతి జిల్లాలో అన్ని నియోజకవర్గాల్లో అన్ని మండలంలో జరుపుకోవాలని దళితులకు పిలుపునివ్వడం జరిగినది ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు సిపిఐ పార్టీ రైల్వే కోడూరు నియోజకవర్గం సభ్యులు చింతలపూరి నాగమ్మ. డిహెచ్పిఎస్ రైల్వే కోడూరు నియోజకవర్గ కార్యదర్శి కటారి గోపాల్. గంగాపూర్ అర్చన.డిహెచ్పిఎస్ 5 మండల కార్యదర్శి లు రైల్వే కోడూరు మండల కార్యదర్శి గంగాపూర్ తేజ్ కుమార్. చిట్వేలు మండల కార్యదర్శి రవి. పెనమలూరు మండల కార్యదర్శి శివశంకర్. ఓబులవారిపల్లి మండల కార్యదర్శి నరసింహులు. తలారి కన్నయ్య. కటారి ప్రేమ్ కుమార్. మోడపోతుల హరి

# నేడు మాజీ మంత్రి బి.వి. మోహన్ రెడ్డి వర్ధంతి



**ఎమ్మిగనూరు, జూలై 26(ప్రజా రిపబ్లిక్ న్యూస్ ):** మాజీ మంత్రివర్యులు, కీర్తిశేషులు శ్రీ బి.వి. మోహన్ రెడ్డి వర్ధంతి సందర్భంగా గౌరవ ఎమ్మెల్యే డా. బి.వి. జయ నాగేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో సోమవారం వర్ధంతి సభ నిర్వహించనున్నారు.ఈ కార్యక్రమం ఉదయం 11:00 గంటలకు ఎమ్మిగనూరులోని సోమప్ప సర్కిల్ వద్ద జరుగుతుంది. ఈ సందర్భంగా బి.వి. మోహన్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించనున్నారు.ఈ వర్ధంతి సభకు మోహన్ రెడ్డి అభిమానులు, అనుచరులు, శ్రేయోభిలాషులు, తెలుగుదేశం పార్టీ ముఖ్య నాయకులు, క్లస్టర్ ఇన్‌చార్జీలు, యూనిట్ ఇన్‌చార్జీలు, బూత్ కన్వీనర్లు, గ్రామ, వార్డు కమిటీ సభ్యులు, మహిళా కార్యకర్తలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో హాజరై నివాళులర్పించాలని తెలిపారు.

# ఉచిత కంటి శస్త్రచికిత్సలు

## పేదలకు సేవలు.. మందులు, కంటి అద్దాల పంపిణీ




**శ్రీ సత్య సాయి /కదిరి, జూలై 26,(రిపబ్లిక్ న్యూస్):**కదిరిలోని విజన్ ప్లస్ కంటి ఆస్పత్రిలో కీర్తిశేషులు కొప్పల మీనాక్షమ్మ జ్ఞాపకార్థం ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి శస్త్రచికిత్సల కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఈ శిబిరంలో నిరుపేద కుటుంబాలకు చెందిన 26 మంది రోగులకు ఉచితంగా కంటి శస్త్రచికిత్సలు నిర్వహించి, అవసరమైన మందులు, కంటి అద్దాలను అందజేశారు.ఈ సందర్భంగా కొప్పల రవికాంత్ రమణ (రవికాంత్ క్యాటరింగ్) మాట్లాడుతూ కొప్పల మీనాక్షమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఇప్పటివరకు ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,500 మందికి పైగా నిరుపేదలకు వివిధ సేవా కార్యక్రమాలు నిర్వహించినట్లు తెలిపారు. సమాజంలోని పేద ప్రజలకు సేవ చేయడంలోనే నిజమైన ప్రశాంతత లభిస్తుందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహిస్తామని చెప్పారు.కార్యక్రమంలో డాక్టర్ పవనేశ్వర్ రెడ్డి, విజన్ ప్లస్ కంటి ఆస్పత్రి మేనేజింగ్ డైరెక్టర్ శాలి దాదా గాంధీతో పాటు వైద్య సిబ్బంది, సేవా సంస్థ ప్రతినిధులు పాల్గొన్నారు.

# కూటమి వ్యతిరేక విధానాలపై సమరభేరి

## రేపు కలెక్టరేట్ ముట్టడి - తలారి చరణ్ పిలుపు -విద్యార్థి, యువజన విభాగం గోడ పత్రికలు విడుదల







**అనంతపురం/కళ్యాణదుర్గం, జూలై 26,( రిపబ్లిక్ న్యూస్):**

వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి గారి ఆదేశాల మేరకు కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త డాక్టర్ తలారి రంగయ్య ఆధ్వర్యంలో రేపు (మంగళవారం) అనంతపురం కలెక్టరేట్ వద్ద భారీ విద్యార్థి, యువజన ర్యాలీ, ధర్నా నిర్వహించనున్నట్లు కళ్యాణదుర్గం నియోజకవర్గ యువజన విభాగం అధ్యక్షులు తలారి చరణ్ ప్రకటించారు. ఈ ర్యాలీకి సంబంధించిన గోడ పత్రికలను (పోస్టర్లను) వైసీపీ నాయకులతో కలిసి వారు విడుదల చేశారు.

**కూటమి నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యావ్యవస్థ భ్రష్టు పట్టింది**

ఈ సందర్భంగా తలారి చరణ్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ నిర్లక్ష్య వైఖరి వల్ల విద్యావ్యవస్థ భ్రష్టు పట్టిందని మండిపడ్డారు. డీఎస్సీ స్కాంపై తక్షణమే సీబీఐ విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు. దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించిన నీట్ (నీట్) అక్రమాలపై విద్యార్థులు చేస్తున్న ఆందోళనలకు వైఎస్ఆర్ విద్యార్థి, యువజన విభాగం పూర్తి సంఘీభావం తెలుపుతుందన్నారు.

**సమస్యలను పరిష్కరించకుంటే మంత్రి రాజీనామా**

రాష్ట్రంలో నిలిచిపోయిన ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలను పూర్తిస్థాయిలో విడుదల చేయాలని, ఎన్నికల హామీ మేరకు నిరుద్యోగులకు తక్షణమే నిరుద్యోగ భృతి చెల్లించాలని డిమాండ్ చేశారు. విద్యార్థుల, నిరుద్యోగుల సమస్యలను పరిష్కరించకుంటే రాష్ట్ర విద్యాశాఖ మంత్రి తన పదవికి రాజీనామా చేయాల్సి వస్తుందని హెచ్చరించారు. ఈ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమంలో రాష్ట్ర యువజన కార్యదర్శి రామాంజనేయులు, మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ బిక్కీ హరి, పార్టీ ముఖ్య నాయకులు మంజు, షేక్షా, రామ్ రెడ్డి, మల్లి, ఇబ్రహీం, దేవా, శివ, వంశి, ఓం ప్రకాష్, తేజ తదితర అనుబంధ విభాగాల అధ్యక్షులు, నాయకులు, సోషల్ మీడియా ప్రతినిధులు మరియు వైఎస్సార్సీపీ కార్యకర్తలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. రేపు (మంగళవారం ) జిల్లా కేంద్రంలో జరిగే ఈ ర్యాలీని జయప్రదం చేయాలని, ప్రతి ఒక్క వైఎస్ఆర్ సీపీ నాయకుడు, కార్యకర్త, విద్యార్థి యువత తరలిరావాలని తలారి చరణ్ పిలుపునిచ్చారు.

# ప్రభుత్వ విప్‌ను కలిసిన డీఎంహెచ్‌వో



**అనంతపురం సంక్షేమం,**
**జూలై 26,( రిపబ్లిక్ న్యూస్):**

జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారి (డీఎంహెచ్‌వో)గా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు ఆదివారం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, రాయదుర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులను మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా జిల్లా వైద్య, ఆరోగ్యశాఖ అధికారిగా బాధ్యతలు చేపట్టిన విషయాన్ని ప్రభుత్వ విప్‌కు తెలియజేసి పరిచయం చేసుకున్నారు. జిల్లాలో జాతీయ వైద్య, ఆరోగ్య కార్యక్రమాలు ప్రజలకు సమర్థవంతంగా చేరేలా చర్యలు తీసుకోవాలని, ప్రభుత్వ ఆరోగ్య సేవల అమలులో నిర్లక్ష్యానికి తావులేకుండా చూడాలని కాలవ శ్రీనివాసులు సూచించారు. ప్రభుత్వ లక్ష్యాలకు అనుగుణంగా వైద్య, ఆరోగ్య కార్యక్రమాలను సమర్థవంతంగా అమలు చేయాలని డీఎంహెచ్‌వోకు సూచనలు చేశారు. డాక్టర్ కట్టా వెంకటేశ్వర్లు జిల్లాలో ఆరోగ్య సేవలను మరింత మెరుగుపరిచేందుకు కృషి చేస్తామని ప్రభుత్వ విప్‌కు హామీ ఇచ్చారు.

# భూపతిపూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ కమిటీ అధ్యక్షులుగా జక్కుల చంద్రశేఖర్



**రాయికల్ మండలం జూలై,26( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం భూపతిపూర్ లక్ష్మి నరసింహ స్వామి దేవాలయ కమిటీ ఈరోజు ఎన్నుకోవడం జరిగింది... అధ్యక్షులుగా -జక్కుల చంద్రశేఖర్ ఉపాధ్యక్షులు -బొల్లె భూమానర్సు, కొమ్ము దిలీప్ కుమార్ ప్రధాన కార్యదర్శి -మామిడాల నాగరాజు కార్యదర్శి -జక్కుల సాగర్ కోశాధికారి -రొండ్ల రాజేశం లను ఎన్ను కున్నారు ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీ కాకుస్తం వెంకట రమణామాచార్యులు కాకుస్తం వెంకట కృష్ణమాచార్యులు కమిటీ వాళ్లందరికీ గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు

# ప్రపంచ దేశాల్లో ప్రధానమంత్రి మోడీ పేరు చెప్తే చేతులెత్తి దండం పెడుతున్నారని మన ఖ్యాతి ప్రపంచంలో పెరిగిందని

## -రాయికల్ మండల బిజెపి అధ్యక్షుడు ఆకుల మహేష్

**రాయికల్ మండలం జులై,26( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీజిల్లా పార్టీ ఆదేశాల మేరకు రాయికల్ మండల అధ్యక్షులు ఆకుల మహేష్ ఆధ్వర్యంలో మండల కార్యవర్గ సమావేశం జరిగింది ఈ కార్యక్రమంలో ముఖ్యంగా వ్యవసాయ రంగం , కేంద్రప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ పథకాలపై మరియు మండలంలోని పలు రోడ్డు మరమ్మత్తులపై ప్రభుత్వం చర్యలు తీసుకొనేవిధంగా రాజకీయ తీర్మానం చేయడం జరిగింది ఈ సందర్భంగా మండల బిజెపి అధ్యక్షులు ఆకుల మహేష్ మాట్లాడుతూ దేశానికి పేదలు అనేది లేకుండా అందరికీ బియ్యం ఉచితంగా ఇవ్వడం ఏ ఒక్కరు ఆకలితో ఉండద్దని ప్రధానమంత్రి మోడీ ఉద్దేశమని ప్రపంచంలో మన దేశమంటే గౌరవం పెరిగిందని ఎక్కడికి వెళ్ళినా మీరు భారతీయులేనే అని అడుగుతున్నారని మన ఖ్యాతి




ఎంతో పెరిగిందని భారతదేశం అంటే ప్రపంచ దేశాలు కూడా చేతులెత్తి మొక్కుతున్నాయని అది మన ప్రధానమంత్రి మోడీ విజయం అని అన్నారు

ఈ కార్యక్రమనికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ఓబీసీ మోర్చా



ఉపాధ్యక్షులు మచ్చ నారాయణ రాయికల్ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కల్లెడా ధర్మపురి, జిల్లా కార్యదర్శులు ఏనుగు ముత్యం రెడ్డి, సురతాని భాగ్య, ఓబీసీ మోర్చా జిల్లా అధ్యక్షులు అన్నవేని వేణు, ఎస్ టీ మోర్చా జిల్లా అధ్యక్షులు తిరుపతి నాయక్, మండల ప్రధాన కార్యదర్శులు వట్టిమల్ల శ్రీనివాస్, ఏనుగు రవీందర్ రెడ్డి, సర్పంచ్ లు వాకిటి గంగారెడ్డి, శ్రీరామ్ గౌడ్ మరియు బూత్ అధ్యక్షులు, నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాయికల్ పట్టణంలో పద్మశాలీల పెద్ద పోచమ్మ బోనాలు వనమహోత్సవం





**రాయికల్ మండలం జూలై,26( రిపబ్లిక్ న్యూస్)**పద్మశాలిలు ఎక్కువగావున్న జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణం లో ఈరోజు పెద్ద పోచమ్మ తల్లి బోనాలు వనభోజనోత్సవాలు పద్మశాలి సంఘ అధ్యక్షుడు భోగ రాజేశం ఆధ్వర్యంలో మార్కండేయ ఆలయం నుండి నేరుగా పెద్ద పోచమ్మ ఆలయశీ వరకు డప్పు చప్పుల మధ్య బోనాలు తీశారు జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలో ఆదివారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి బోనాలు వాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు పద్మశాలి ఆడపడుచులు ఇంటి నుండి బోనాలు ఎత్తుకొని డప్పు చప్పుల్లతో మార్కండేయ దేవాలయం నుంచి పటేల్ విగ్రహం, గాంధీ విగ్రహం,ఇటిక్యాల ఎక్స్ రోడ్,అంగడి బజార్ మీదుగా పెద్ద పోచమ్మ ఆలయానికి చేరుకున్నారు అనంతరం అమ్మవారికి బోనాలు సమర్పించి తమను చల్లగా చూడాలని వర్షాలు పడి దేశంలో అధిక పంటలు పశీడాలని ఏలాంటి వ్యాధులు రాకుండా చూడాలని వేడుకున్నారు ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం, సేవా సంఘం, అష్టమహిళా సంఘం సభ్యులు యువకులు మహిళలు పాల్గొన్నారు ఈరోజు రాయికల్ పట్టణంలో పండగ వాతావరణం నెలకొంది

# బోనమెత్తిన మహితాపూర్

## అషాడమాస పోచమ్మ తల్లి భోనల పండగ.





**రాయికల్ మండలం జూలై,26( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం మహితాపూర్ గ్రామములో పోచమ్మ తల్లి బొనల పండగ పెద్దఎత్తున గ్రామస్తులు అందరూ కలిసి డప్పు చప్పుల తోని బోనలు ఎత్తుకొని పోచమ్మ తల్లి కి బోనలు సమర్పించిన గ్రామస్తులు. ప్రతి సంవత్సరం ఆషాఢమాస మొదట ఆదివారం రోజు బొనలు సమర్పించిన ఎడల .గ్రామంలో ఉన్న అందరికీ చాలా మంచి జరగాలని పిల్లా పాపలతో కలిసి మేలసి ఉండాలని గ్రామంలో ఉన్న అన్ని కుటుంబాలు లో ఎలాంటి పండుగను జరుపుకునే ముందర పోచమ్మ తల్లి కి మొక్కులు తీర్చుకొని మంచిగా చల్లగా ఉండాలని కోరుకుంటరుఈ రోజు భోనల పండగ సందర్భంగా గ్రామస్తులు అందరికీ అన్నప్రాశదం అందచేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ సభ్యులు గోపి మాధవి రాజారెడ్డి సర్పంచ్ తలారి నాగమణి రాజేష్ వార్డు సభ్యులు అనుమల్ల రమ సత్యనారాయణ బుస గంగా మల్లయ్య కోడిమ్యాల భాస్కర్ బుచ్చమ్మ మహేష్ రవళి రామకృష్ణ మేఘన శ్రీనివాస్ వాణి రవీందర్ రజిత సతీష్ రజిత నరేష్ వనిత సంకోచి రాజు నారాయణ అనూష శారద రాజేష్ కొల్ల రజిత కొల్ల కవిత. తదితరులు పాల్గొన్నారు గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది

## కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో రాష్ట్ర స్థాయి యోగ పోటీల్లో పాల్గొన్న అల్లిపూర్ విద్యార్థులు



**రాయికల్ మండలం జులై,26( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ మండలం అల్లీపూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో శనివారం నిర్వహించిన రాష్ట్రస్థాయి యోగ పోటీల్లో విద్యార్థులు పాల్గొన్నారు బాలుర విభాగంలో రాహుల్ జస్వంత్ మణిదీపక్ సిద్ధు నిశాంత్ బాలికల విభాగంలో వేదశ్రీ పాల్గొన్నారు ఈ సందర్భంగా విద్యార్థులను హెచ్ఎం ప్రధానోపాధ్యాయులు కిరణ్,పిడి కృష్ణ ప్రసాద్ గ్రామస్తులు ఉపాధ్యాయ బృందం విద్యార్థులు అభినందించారు

## రాయికల్ హన్మాన్ ఆలయ భజన మందిర నిర్మాణం పూర్తి చేయాలని కోరిన పట్టణ ప్రజలు



**రాయికల్ మండలం జులై,26( రిపబ్లిక్ న్యూస్)** జగిత్యాల జిల్లా రాయికల్ పట్టణంలోని నాగారం వాడ హనుమాన్ ఆలయ భజన మందిర నిర్మాణం ఏళ్లు గడుస్తున్న పూర్తి కావడం లేదు, తిరుమల తిరుపతి దేవస్థానం రెండేళ్ల క్రితం ఆలయానికి 10 లక్షల నిధులు మంజూరు చేసినప్పటికీ పనులు కేవలం పిల్లర్ల స్థాయిలోనే నిలిచిపోయాయి, నిధులు ఉన్న నిర్మాణం ముందుకు సాగక పోవడంపై స్థానిక భక్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు కశీట్రాక్టర్ ను మార్చాలని , భజన మందిర నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేయాలని స్థానికులు కోరుతున్నారు

# శాకాహారమే ఆరోగ్యానికి శ్రీరామరక్ష...

## మాంసాహారం మానండి శాకాహారాన్ని ఆచరించండి...

**-శాఖాహార ర్యాలీలో జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి ఉద్ఘాటన...**




**రాయికల్ మండలం జూలై,26 ( రిపబ్లిక్ న్యూస్)** "మాంసాహారం మానేయండి.. శాకాహారం భుజించండి" అనే సందేశంతో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ మూమెంట్ జగిత్యాల జిల్లా రాయికల్ ఆధ్వర్యంలో ఆదివారం పట్టణంలో భారీ శాకాహార అవగాహన ర్యాలీ నిర్వహించారు. దాదాపు 100 మందికి పైగా సభ్యులు గాంధీ చౌక్ నుంచి అంగడి బజార్ వరకు ప్రధాన రహదారుల గుండా క్రమశిక్షణతో ర్యాలీ నిర్వహిస్తూ శాకాహారం ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుందని, మూగజీవాలను హింసించవద్దని నినాదాలు చేశారుప్రజలు మాంసాహారం మానేసి శాకాహారాన్ని అలవర్చుకోవాలని, మనుషులతో సమానంగా మూగజీవాలకు కూడా ఈ భూమిపై జీవించే హక్కు ఉందని పేర్కొన్నారు. ర్యాలీ సందర్భంగా ఓ సామాజిక వర్గం నిర్వహిస్తున్న బోనాల కార్యక్రమం వద్దకు చేరుకున్నప్పుడు నినాదాలు నిలిపివేసి, క్రమశిక్షణతో ముందుకు సాగడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా జగిత్యాల జిల్లా ఆత్మ చైర్మన్ కాటిపెల్లి గంగారెడ్డి మాట్లాడుతూ ప్రతి ప్రాణిని సంరక్షించడం, పర్యావరణాన్ని పరిరక్షించడం ప్రతి మనిషి బాధ్యత అని అన్నారు. శాకాహారం సంపూర్ణ ఆరోగ్యానికి దోహదపడుతుందని, ధ్యానం చేయడం ద్వారా మానసిక ప్రశాంతత, జ్ఞాపకశక్తి, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని తెలిపారు ఈ కార్యక్రమంలో పిరమిడ్ స్పిరిచ్యువల్ సొసైటీ జిల్లా అధ్యక్షుడు ఎం. సత్యనారాయణ, కన్వీనర్ లక్ష్మారెడ్డి, రమేష్ బాబు, లత, మమత, భూపతిరాజు, సునీత, లక్కీ, తిరుపతి, లక్ష్మణ్, గుడికోట ఆలయ చైర్మన్ మచ్చ శ్రీధర్, గంప ఆనందం, చౌడారపు లక్ష్మీనారాయణ, పిప్పరి జగన్ తదితరులు పాల్గొన్నారు.

# బీఎస్పీ ఆఫీసులో ఘనంగా రిజర్వేషన్ డే వేడుకలు

## సాహు మహరాజ్ కు నివాళి అర్పించిన పార్టీ స్టేట్ ప్రెసిడెంట్ ఇబ్రాం శేఖర్



**హైదరాబాద్ ప్రతినిదిజూలై,26 ( రిపబ్లిక్ న్యూస్)** హైదరాబాద్: బీఎస్పీ రాష్ట్ర కార్యాయంలో రిజర్వేషన్ డే ను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు ఇబ్రాం శేఖర్ మాట్లాడుతూ జ్యోతిరావు ఫూలే, సాహు మహరాజ్, బీఆర్ అంబేద్కర్, కాన్షీరాం వంటి మహనీయుల త్యాగాలను స్మరించుకోవడం మరువరాదని అన్నారు. బహుజన రాజ్య స్థాపనే వారికిచ్చే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. తొలిసారిగా 1902 జూలై 26 న కొల్హాపూర్ సంస్థానంలో ఛత్రపతి సాహు మహారాజ్ ఎస్సీ ఎస్టీ ఓబీసీలకు విద్యా, ఉద్యోగాల్లో 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. దీంతో జూలై 26 ను దేశంలోని బహుజనులు మరి ముఖంగా బీఎస్పీ రిజర్వేషన్ డే నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈ సందర్భంగా ఆదివారం ఇబ్రాం శేఖర్ సాహు మహరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు.

# బహుజనుల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన చక్రవర్తి చత్రపతి సాహూ మహారాజ్

## - బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం










**కామారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జూలై 26 ( ప్రజా రిపబ్లిక్ న్యూస్)** బహుజనుల రాజకీయ ఆకాంక్షలకు అంకురార్పణ చేసిన చక్రవర్తి చత్రపతి సాహూ మహారాజ్ అని బీఎస్పీ ఛీఫ్ జోన్ ఇంచార్జ్ అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. ఈ రోజు కామారెడ్డి జిల్లా కేంద్రం లో 124 వ రిజర్వేషన్ ల దినోత్సవం సందర్భంగా బీఎస్పీ జిల్లా అధ్యక్షులు మాలోత్ హరిలాల్ నాయక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహుజన రాజ్యాధికార సంకల్ప దివస్ సభ కి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. కార్యక్రమంలో ముందుగా రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్ గారి చిత్రపటానికి మరియూ బహుజన మహాపురుషులైన మహాత్మా ఫూలే, బాబాసాహేబ్ అంబేద్కర్ , మాన్యశ్రీ కాన్షీరామ్ గార్ల చిత్రపటాలకు పూల మాల వేసి నివాళులు అర్పించి అనంతరం సభ లో పాల్గొన్నారు.

**అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు బీజం వేసిన రోజు జూలై 26**

అనగారిన కులాల రాజకీయ ఆకాంక్షలకు బీజం వేసిన రోజు జూలై 26 అని అడ్వకేట్ నిషాని రామచంద్రం అన్నారు. వేలాది సంవత్సరాలుగా బ్రాహ్మణీయ వ్యవస్థ వలన శూద్ర కులాలు అక్షరానికి , ఆస్తి కి , ఆయుధానికి , అధికారానికి, ఆత్మ గౌరవానికి దూరంగా జంతువుల కంటే నీచంగా చూడబడుతున్న సమాజం అభివృద్ధి చెందాలంటే వారికి రాజ్యం లో ప్రాతినిధ్యం కల్పించడం ఒక్కటే మార్గమని అందుకు తన రాజ్యం లో శూద్రులకు అనగా బ్రహ్మణేతరులకు యాభై శాతం రిజర్వేషన్లు కల్పించిన రిజర్వేషన్ల పితామహుడు చత్రపతి సాహూ మహారాజ్ అని కొనియాడారు. ఆనాడు ఆయన తన రాజ్యం లో విద్య ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు కల్పించి శూద్రులకు ప్రాతినిధ్యం కల్పించకపోతే ఈ రోజు బహుజనుల బ్రతుకులు దీన స్థితిలో ఉండేవి అన్నారు. ఆనాడు ఆయన శూద్రుల అబ్యున్నతి కోసం తీసుకున్న నిర్ణయాలు చేసిన చట్టాలు ఈనాటి రాజ్యాంగం లో బాబాసాహేబ్ అంబేద్కర్ పొందుపరిచి దేశ ప్రజలందరిని శాశ్వత బానిసత్వం నుండి విముక్తులను చేశారు అని అన్నారు. మహాత్మా ఫూలే ప్రారంభించిన పాఠశాలలను తిరిగి తెరిచి విద్య వ్యాప్తి కోసం కృషి చేశారు అని అన్నారు .

**బ్రహ్మణిజం మీద యుద్ధం ప్రకటించిన సాహూమహారాజ్**

బ్రహ్మణిజం మీద యుద్ధం ప్రకటించిన సాహూమహారాజ్ గారు బ్రాహ్మణ వాదం వలన సమాజం లో వివక్ష కు గరైన క్రింది కులాల వారికి హస్టళ్లను స్థాపించారు. బ్రాహ్మణవాదం వలన సమాజం లో బ్రాహ్మణేతరులను అనుచు వేయడానికి వారు తయారు చేసిన మనుధర్మ శాస్త్రం వలన సమాజం లో ఏర్పడ్డ అంటరాని తనం నిర్మూలన కోసం అస్పృశ్యుడి చేత హోటల్ పెట్టించారు. దేవదాసి వ్యవస్థ రద్దు కోసం , బాల్యవివాహాల రద్దు కోసం , వితంతువుల పునర్వివాహం కోసం , కోటి పద్ధతి రద్దు కోసం , వతన్ దారి వ్యవస్థ రద్దు కోసం వడ్డి వ్యాపార నిషేధం కోసం ఆయన అనేక చట్టాలను తయారు చేసిన గొప్ప చక్రవర్తి అని కొనియాడారు. ఈయన తీసుకున్న సాహసోపేత నిర్ణయాల వలన బ్రాహ్మణ వాదం ను కూకటి వేళ్ళతో పెకిలించబడింది అని అన్నారు. బాబాసాహేబ్ అంబేద్కర్ ప్రారంభించిన మూక్ నాయక్ పత్రిక కి సహాయం చేస్తూ బాబాసాహేబ్ ని ప్రోత్సహించి పై చదువుల కోసం ఆర్థిక సహాయం అందించారు అని అన్నారు.

**నేడు రిజర్వేషన్ లు ప్రమాదంలో ఉన్నాయి**

సాహూ మహరాజ్ ప్రారంభించిన రిజర్వేషన్ ల ఉద్దేశం ను నేటికి మనువాద పాలకులు నెరవేర్చలేక రిజర్వేషన్లను తుంగలో తొక్కి బహుజనుల వెనుకబాటు తనానికి కారణం అవుతున్నారు అని నిషాని రామచంద్రం అన్నారు. దేశం రో రాజ్యాంగం అమలు అయిన తరువాత కూడ 43 ఏండ్ల పాటు బిసి లకు ఏ రంగం లో కూడ రిజర్వేషన్లు అమలు కాకుండా కాంగ్రెస్ బిజెపి కమ్యూనిస్టు పార్టీ లు అడ్డుకున్నాయి అని అన్నారు. నేడు బిసిల తో పాటు ఇతర కులాలు వెనుకబడి పోవడానికి కారణం కాంగ్రెస్ బిజెపి పార్టీ లే అని అన్నారు. రానున్న ఎన్నికల్లో మనువాద పార్టీ లను ఓడించి బీఎస్పీ ని గెలిపించి సాహూ మహారాజ్ ఆశయాలను నెరవేర్చాలని అన్నారు. అత్యంత వెనుకబడిన వర్గాల (వీదీజ) కోసం ప్రత్యేక మంత్రిత్వ శాఖ ఏర్పాటు చేస్తామని తెలిపింది. కామారెడ్డి వేదికగా కాంగ్రెస్ పార్టీ బీసీలకు 42 శాతం రిజర్వేషన్, సంవత్సరానికి రూ.20 వేల కోట్ల నిధులు, రూ.10 లక్షల వడ్డీలేని రుణాలు, ప్రతి కులానికి కార్పొరేషన్లు, ప్రత్యేక మంత్రిత్వ శాఖ వంటి అనేక హామీలు ఇచ్చింది. ఇవన్నీ ప్రజల ముందే ప్రకటించి ప్రజలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం నయ వంచన కు గురి చేస్తుంది అని అన్నారు . రానున్న ఎన్నికల్లో రేవంత్ రెడ్డి సర్కార్ కి ప్రజలు గుణపాఠం చెప్పి బహుజన్ సమాజ్ పార్టీ ని అధికారంలోకి తీసుకురావాలని అందుకోసం ప్రతి కార్యకర్త సైనికుడి వలే పని చేయాలని అన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ ఇంచార్జ్ రోహిదాస్ , జిల్లా ఉపాధ్యక్షుడు కొక్కొండ రాజేందర్ జుక్కల్ అసెంబ్లీ ఇంచార్జ్ లు ఎర్ర గోపాల్ , రాసిగొల్ల బాబు ఎల్లారెడ్డి అసెంబ్లీ అధ్యక్షులు సాయి బాబు , కామారెడ్డి అధ్యక్షులు నత్తి జీవన్ , జుక్కల్ అసెంబ్లీ అధ్యక్షులు బంగారి జైపాల్ తదితరులు పాల్గొన్నారు

# కంది, తోగర్‌పల్లి, గ్రామాల్లో ఘనంగా తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్ ) పార్టీ జెండా ఆవిష్కరణ



**సంగారెడ్డి నియోజకవర్గ ప్రతినిధి జూలై 26 ( ప్రజా రి పబ్లిక్ న్యూస్)** తెలంగాణ రక్షణ సేన (టీ ఆర్ ఎస్ ) సంగారెడ్డి నియోజకవర్గ ఇన్‌చార్జి శ్రీ కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి గారి ఆధ్వర్యంలో కంది మండలం కంది గ్రామం, కొండాపూర్ మండలం తోగర్‌పల్లి మరియు గ్రామాల్లో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమాలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా కలబ్‌గూర్ దయాకర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ రక్షణ సేన అధ్యక్షురాలు శ్రీమతి కల్వకుంట్ల కవితక్క పిలుపు మేరకు పంచజన్య సిద్ధాంతాలతో ప్రతి ఊరు, ప్రతి వాడలో తెలంగాణ రక్షణ సేన పార్టీ జెండాను ఎగురవేస్తూ పార్టీ అజెండాను ప్రజల్లోకి తీసుకెళ్లి, తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజా హక్కులు, సామాజిక న్యాయం మరియు ప్రజా సంక్షేమం కోసం నిరంతరం ప్రజల పక్షాన పోరాడుతామని తెలిపారు. గ్రామ స్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేసి సంగారెడ్డి నియోజకవర్గంలోని ప్రతి గ్రామంలో తెలంగాణ రక్షణ సేనను బలోపేతం చేస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెండా పండుగ ఇన్‌చార్జి శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర పరిశీలకులు మురళీకృష్ణ, శంకర్ నాయక్, అలాగే పార్టీ నాయకులు కంది ప్రదీప్, ధనుష్, వేణు, సురేష్, సందీప్, అరవింద్, అరుణ్, అనిల్, శివ, అఖిల్, భరత్, ఎం. రాహుల్ యాదవ్, బి. వేణు, డి. శివకుమార్, ఎం.డి. జుబేర్, ఎ. హర్ష, ఎం.డి. ఆసిఫ్, ఎం.డి. ముజ్జు, గొప్పుల్ రెడ్డి, మనోజ్ రెడ్డి, రజనీకాంత్, కృష్ణమోహన్, సాయికాంత్ గౌడ్, శరణ్ నితిన్ తదితరులు పాల్గొన్నారు. గ్రామ ప్రజలు, యువత, మహిళలు మరియు పార్టీ కార్యకర్తలు పెద్ద ఎత్తున హాజరై కార్యక్రమాలను విజయవంతం చేసి, తెలంగాణ రక్షణ సేనను గ్రామస్థాయిలో మరింత బలోపేతం చేయాలని సంకల్పించారు.

ప్రజా రిపబ్లిక్
ప్రతి అక్షరం ప్రజల కోసం
RNI No:/2023/87888



# నంద్యాలలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి చెవి,ముక్కు, గొంతు శస్త్ర చికిత్సల సదస్సు,కార్యశాల

**నంద్యాల మధుమణి చెవి,ముక్కు,గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి ఆధ్వర్యంలో,నంద్యాల, ఆంధ్రప్రదేశ్ చెవి ముక్కు గొంతు వైద్యుల సంఘం పర్యవేక్షణలో నిర్వహణ**

**. శిక్షణ పొందిన ఆరు రాష్ట్రాల నుండి హాజరు అయిన 170 మంది చెవి, ముక్కు,గొంతు వైద్యులు**

**. కార్య శాలలో శస్త్ర చికిత్సలు చేసిన చెన్నైకి చెందిన ప్రముఖ చెవి, ముక్కు, గొంతు వైద్యులు డాక్టర్ ఆహిలా స్వామీ, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి, డాక్టర్ మధుసూధన రావు, డాక్టర్ మణి దీప్.**




**నంద్యాల జూలై 26( రిపబ్లిక్ న్యూస్) :**
నంద్యాలలో ఆంధ్రప్రదేశ్ ఈ.ఎన్.టి వైద్యుల సంఘం ఆధ్వర్యంలో,నంద్యాల మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వహణలో స్థానిక మధు మణి చెవి,ముక్కు,గొంతు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిలో శని,ఆది వారాలలో రెండు రోజుల రాష్ట్ర స్థాయి చెవి,ముక్కు, గొంతు వైద్య వైజ్ఞానిక సదస్సు,శస్త్ర చికిత్సల ప్రత్యక్ష ప్రసార శిక్షణా కార్య శాల ( వర్క్ షాప్) నిర్వహించారు.

మధుమణి నర్సింగ్ హోమ్ నిర్వాహకులు డాక్టర్ మధుసూదనరావు,డాక్టర్ నాగమణి డాక్టర్ మణిదీప్ ల నిర్వహణలో ఎర్పాటు చేసిన ఈ రెండు రోజుల సదస్సు లో ఆంధ్రప్రదేశ్ ఈ ఎన్ టి వైద్యుల సంఘం అధ్యక్షులు డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి అధ్యక్షతన జరిగిన ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉన్నత విద్యా మండలి మాజీ చైర్మన్, ఆంధ్ర నాగార్జున యూనివర్సిటీ మాజీ వైస్ ఛాన్సలర్ వేణుగోపాలరెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ జి. రామకృష్ణారెడ్డి, ఆంధ్రప్రదేశ్ మెడికల్ కౌన్సిల్ పరిశీలకులు డాక్టర్ సింగరి ప్రభాకర్, అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి సదస్సు ప్రారంభించారు.

ఈ సందర్భంగా సదస్సు నిర్వాహక చైర్మన్ డాక్టర్ మధుసూదనరావు మాట్లాడుతూ గత 15 సంవత్సరాలుగా ఈ శస్త్ర చికిత్సల కార్యశాల మరియు సదస్సు నిర్వహిస్తున్నామని ఇది 16 వ సదస్సు అన్నారు.పలు రాష్ట్రాల నుండి చెవి ముక్కు గొంతు వైద్యులు నంద్యాలకు ఆధునిక శస్త్ర చికిత్సల శిక్షణ కోసం రావడం నంద్యాలకు గర్వకారణం అన్నారు.నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మణిదీప్ మాట్లాడుతూ ఈ రెండు రోజుల సదస్సులో ఆరు రాష్ట్రాల నుండి 170 మంది చెవి, ముక్కు, గొంతు వైద్యులు ప్రతినిధులుగా పాల్గొని మధు మణి సమావేశ భవనంలో స్క్రీన్ పైన, ఆసుపత్రి ఆపరేషన్ థియేటర్లో జరుగుతున్న శస్త్ర చికిత్సల ప్రత్యక్ష ప్రసారం తిలకిస్తూ ఆపరేషన్ చేస్తున్న వైద్యునితో తమ సందేహాలు నివృత్తి చేసుకుని శిక్షణ పొందుతారని తెలిపారు.

డాక్టర్ అహిలా స్వామి,డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి మాట్లాడుతూ ఇటువంటి వైజ్ఞానిక సదస్సులు యువ వైద్యులకి ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని వారు భవిష్యత్తులో ప్రజలకు మరింత మెరుగైన సేవలు అందించడానికి దోహదపడుతుందని అన్నారు.

ఆదివారం జరిగిన సదస్సు ముగింపు కార్యక్రమంలో ఐఎంఏ జాతీయ కేంద్ర కమిటీ సభ్యులు,రాష్ట్ర ఐఎంఏ మాజీ అధ్యక్షులు డాక్టర్ రవి కృష్ణ మాట్లాడుతూ ఈ పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే యువ వైద్యులు నిరంతరం ఆధునిక విధానాలను నేర్చుకుని నైపుణ్యాలను పెంచు కోవలసిన అవసరం ఉందని అన్నారు.
డాక్టర్ సింగరి ప్రభాకర్ మాట్లాడుతూ వైద్య రంగంలో అనునిత్యం గణనీయమైన మార్పులు ప్రపంచవ్యాప్తంగా జరుగుతూ ఉంటాయని, వాటిని తెలుసుకోవడం కోసం వైద్యులు నిరంతర అధ్యయనం చేయడం చాలా అవసరం అన్నారు.
జాతీయస్థాయి ప్రముఖ చెవి ముక్కు గొంతు చికిత్స నిపుణులు డాక్టర్ అహిలా స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి,డాక్టర్ మధుసూదన రావు, మధుమణి ఆసుపత్రి చెవి ముక్కు గొంతు శస్త్ర చికిత్స నిపుణులు మణిదీప్ కలసి రెండు రోజులలో 20 శస్త్ర చికిత్సలు చేస్తూ యువ వైద్యులకు మెళకువలు వివరించారు. ఆపరేషన్లకు అవసరమైన క్లిష్టమైన అనస్తీసియా ప్రక్రియ ప్రముఖ వైద్యులు డాక్టర్ రవి కృష్ణ, డాక్టర్ మాధవి, డాక్టర్ వంశీ నిర్వహించారు.డాక్టర్ అహిలా స్వామి, డాక్టర్ జయప్రకాశ్ రెడ్డి లను డాక్టర్ మధుసూదన రావు కుటుంబ సభ్యులు ఘనంగా సత్కరించారు. సదస్సు ప్రారంభ, ముగింపు కార్యక్రమాలలో డాక్టర్ నాగమణి,సదస్సు నిర్వాహక కార్యదర్శి డాక్టర్ మణిదీప్, కోఆర్డినేటర్ డాక్టర్ రోహిత్, డాక్టర్ లోచన రెడ్డి,మధుమణి కుటుంబ సభ్యులు డాక్టర్ మధుప్రీతి,ప్రణీత్, సింధు,వివిధ రాష్ట్రాల నుండి వచ్చిన 170 మంది చెవి ముక్కు గొంతు వైద్యులు పాల్గొన్నారు.

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్

**కార్గిల్ యుద్ధ వీరులకు సత్కారం**

**. ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న సీనియర్ సభ్యులు రవి ప్రకాష్**




**నంద్యాల జులై 26( రిపబ్లిక్ న్యూస్) :**
ఆది వారం కార్గిల్ విజయ్ దివస్ సందర్భంగా నంద్యాల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ యుద్ధ వీరులను సత్కరించి, అమరులైన వీర సైనికులకు నివాళు లర్పించారు.నంద్యాల లయన్స్ క్లబ్ అధ్యక్షులు సందీప్ అధ్యక్షతన, కార్యదర్శి మేడా చంద్రశేఖర్, కోశాధికారి సురేష్ ల నిర్వహణలో, సీనియర్ లయన్స్ సభ్యులు జి. రవి ప్రకాష్ సహకారంతో జరిగిన ఈ కార్యక్రమంలో కార్గిల్ యుద్ధంలో పాల్గొన్న వీర సైనికులు శ్రీనివాసులు, మురళి లనుశాలువా, పూల మాల,జ్ఞాపికలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో లయన్స్ సేవా సంస్థ వైస్ డిస్ట్రిక్ట్ గవర్నర్ డాక్టర్ రవి కృష్ణ పాల్గొని మాట్లాడుతూ 1999 లో కార్గిల్ ప్రాంతాన్ని ఆక్రమించిన పాకిస్తాన్ సైనికుల్ని తరిమికొట్టి భారత ఆధీనంలోకి తెచ్చుకున్న ఈ రోజును కార్గిల్ విజయ దినోత్సవం గా నిర్వహించి, అమరులైన వీర సైనికులకు నివాళులర్పించి వారి త్యాగాలను మననం చేసుకుంటామని అన్నారు. వారి స్ఫూర్తిగా సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనాల్సిన అవసరం ఉందని అన్నారు. లయన్స్ క్లబ్ అధ్యక్షుడు సందీప్ మాట్లాడుతూ సరిహద్దులలో అహర్నిశలు దేశాన్ని కాపాడుతున్న వీర జవాన్ల త్యాగాలు గుర్తుంచుకుని ,దేశ సమగ్రతను కాపాడడంలో ప్రతి ఒక్కరూ పాలుపంచుకోవాల్సిన అవసరం ఉందని అన్నారు.

ఈ సందర్భంగా కార్గిల్ యుద్ధ వీరులు శ్రీనివాసులు,మురళి మాట్లాడుతూ తాము కార్గిల్ యుద్ధంలో ప్రత్యక్షంగా పాల్గొన్నామని అయితే ఎందరో వీరుల ప్రాణ త్యాగం వల్లే కార్గిల్ ని మన ఆధీనంలోకి తెచ్చుకోగలిగామని అన్నారు.

ప్రతి సంవత్సరం ఈ కార్యక్రమానికి సహకరిస్తున్న రవి ప్రకాష్ మాట్లాడుతూ నంద్యాల లయన్స్ క్లబ్ ప్రతి ఏటా కార్గిల్ విజయ దివస్ రోజున మాజీ సైనికులను ఆహ్వానించి సత్కరించడం ప్రశంసనీయం అన్నారు. ఈ సందర్భంగా రవి ప్రకాష్ తన పుట్టినరోజు పురస్కరించుకుని దివ్యాంగులకు ఒక నెల మందుల పంపిణీ కోసం ఆర్థిక సహకారం అందిస్తామని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రీజినల్ చైర్మన్ నిజాముద్దీన్, లయన్స్ జిల్లా పబ్లిక్ రిలేషన్ ఆఫీసర్ పీ.వీ.సుధాకర రెడ్డి, జోనల్ చైర్మన్ సోమేశుల నాగరాజు,సీనియర్ లయన్స్ సభ్యులు ఆంజనేయులు గుప్తా, బదిరి శెట్టి శ్రీకాంత్, రమణయ్య, చంద్రమోహన్,రోడ్డా సుంకయ్య,సాయి మనోజ్, రత్నకుమార్, అమిదల జనార్ధన్, చంద్రమోహన్, ఇమ్మడి రామకృష్ణుడు,తోట శ్రీనివాస్, సుహాస్ రాఘవ,రామయ్య పాల్గొన్నారు.

# పేద రోగుల కోసమే ఉచిత వైద్య శిబిరాలు..

**పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ సభ్యుడు పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి -విజయవంతంగా 70వ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి మెగా వైద్య శిబిరం..**





**నంద్యాల జూలై 26( రిపబ్లిక్ న్యూస్) :**
పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో పేదల కోసమే కార్పొరేట్ స్థాయి ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి మౌలాలి రెడ్డి అన్నారు. చైర్మన్ డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి పేర్కొన్నారు. పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి చారిటబుల్ సొసైటి ఆద్వర్యంలో పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి ప్రజా వైద్యశాలలో నిర్వహించిన 70వ మెగా వైద్య శిబిరం విజయవంతంగా ముగిసింది. కోవెలకుంట్ల తాలూకా సంజామల మండలం మంగపల్లె గ్రామంలో శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల అధినేత డాక్టర్ పి దస్తగిరి రెడ్డి పర్యవేక్షణలో నిర్వహించిన ఉచిత వైద్య శిబిరాన్ని శ్రీ గురు రాఘవేంద్ర విద్యా సంస్థల డైరెక్టర్ పెద్దిరెడ్డి షేక్షావలి రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు ఆరోగ్యాన్ని అందించేందుకే పెద్దరెడ్డి తిమ్మారెడ్డి ట్రస్ట్ ఆధ్వర్యంలో ప్రతినెల వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తన తల్లిదండ్రుల నుండి తనకు వచ్చిన 10 ఎకరాల పొలాన్ని పేదల కోసమే కేటాయించినట్లు చెప్పారు. తన పదకరాల పొలంలో పెద్దిరెడ్డి ట్రస్ట్ తరఫున ప్రజా వైద్యశాలను నిర్మించి అక్కడ పేదలకు వైద్య శిబిరాన్ని నిర్వహిస్తున్నామని చెప్పారు. జన్మనిచ్చిన ఊరికి సేవ చేయాలన్నదే తన లక్ష్యమని చెప్పారు. పేద ప్రజలకు డాక్టర్ పెద్దిరెడ్డి దస్తగిరి రెడ్డి సేవలు అభినందనీయమనీ అన్నారు. ఇందులో కార్పొరేట్ స్థాయి ఆసుపత్రి నిర్మించి మెగా వైద్య శిబిరాలు నిర్వహించి పేదలకు ఉచితంగా వైద్యాన్ని అందిస్తున్నారని అన్నారు. ప్రతినెల చివరి ఆదివారం రోజున పేదలకు వైద్య శిబిరంతో పాటు ఉచితంగా మందులు అందిస్తూ తనకు జన్మ ఇచ్చిన తల్లిదండ్రుల రుణం తీర్చుకోవడమేనని తెలిపారు. ఉచిత వైద్య శిబిరంలో పాల్గొనే ప్రతి ఒక్కరికి తమ సొంత ఖర్చులతో ఉచితంగా భోజన వసతిని కల్పిస్తూ మంగపల్లె గ్రామంలోని ప్రజల సంక్షేమానికి పాటుపడుతున్నారని ఆయన చేస్తున్న సేవలే మాకు శ్రీరామరక్ష అన్నారు. 70వ మెగా వైద్య శిబిరంలో 1100 మంది రోగులకు ఉచితంగా మందులు పంపిణీ చేసినట్లు డైరెక్టర్, షేక్షావలి రెడ్డి వెల్లడించారు. ఈ ఉచిత వైద్య శిబిరంలో గుండె జబ్బులు, బిపి, షుగరు , మోకాళ్ళ నొప్పులు, కంటివ్యాదులు, ఊపిరితిత్తుల వ్యాధులు, స్త్రీలకు సంబందించిన వ్యాదులు, చెవి , ముక్కు , గొంతుకు సంబందించిన జబ్బులకు , దంతవ్యాదులు, చర్మవ్యాదులకు వైద్యసేవలు చేసి మందులను ఇస్తున్నామని తెలియజేశారు. కోవెలకుంట్ల సంజామల మండలం పరిసర ప్రాంతం ప్రజలందరూ శిబిరంలో పాల్గొని వైద్య పరీక్షలు చేసుకున్నారు.

# ‘మన్ కీ బాత్‘లో నంద్యాల జల సంరక్షణ కార్యక్రమాలకు ప్రధానమంత్రి ప్రశంసలు

**‘క్యాచ్ ది రైన్‘ అమలులో దేశానికి ఆదర్శంగా నిలిచిన నంద్యాల జిల్లా**

**జిల్లా బృందం సమిష్టి కృషికి దక్కిన జాతీయ గుర్తింపు - జిల్లా కలెక్టర్ రాజకుమారి గణియా**



**నంద్యాల బ్యూరో, జూలై 26 (రిపబ్లిక్ న్యూస్):**
భారత ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ ఆదివారం ప్రసారమైన ‘మన్ కీ బాత్‘ కార్యక్రమంలో ‘క్యాచ్ ది రైన్‘ ప్రచారం కింద నంద్యాల జిల్లా చేపట్టిన జల సంరక్షణ కార్యక్రమాలను ప్రత్యేకంగా ప్రస్తావిస్తూ ప్రశంసించడం జిల్లా యంత్రాంగానికి గర్వకారణమని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి పేర్కొన్నారు. ప్రధానమంత్రి పేర్కొన్నట్లుగా, జిల్లాలో అన్ని గ్రామపంచాయతీల భాగస్వామ్యంతో సంప్రదాయ చెరువుల పునరుద్ధరణ, ఫీడర్ కాలువల పూడికతీత, జల సంరక్షణ నిర్మాణాల బలోపేతం, వర్షపు నీటి సంరక్షణ చర్యలను శాస్త్రీయ ప్రణాళికతో విజయవంతంగా అమలు చేయడం ద్వారా నంద్యాల జిల్లా దేశానికి ఆదర్శంగా నిలిచిందన్నారు. జిల్లాలో 2,103 జల సంరక్షణ పనులను వంద శాతం గ్రౌండింగ్ చేసి, 2,691 కిలోమీటర్ల ఫీడర్ కాలువలను పునరుద్ధరించడం, 251 చెరువుల అభివృద్ధి పనులు చేపట్టామని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో 22,221 ఫార్మ్‌పాండ్లు, 2,221 చెక్‌డ్యామ్‌లు, 202 పర్కొలేషన్ ట్యాంకులను బలోపేతం చేయడం ద్వారా నీటి నిల్వ సామర్థ్యం, భూగర్భ జలాల పునరుత్పత్తి గణనీయంగా పెరిగిందన్నారు. ఈ చర్యల ఫలితంగా వ్యవసాయం, తాగునీటి భద్రత, గ్రామీణ జీవనోపాధికి దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూరుతున్నాయని కలెక్టర్ తెలిపారు. ప్రధానమంత్రి ప్రశంసలు జిల్లాలోని అన్ని శాఖల అధికారులు, ఉద్యోగులు, ప్రజాప్రతినిధులు, గ్రామపంచాయతీ ప్రతినిధులు, క్షేత్రస్థాయి సిబ్బంది, ప్రజల సమిష్టి కృషికి దక్కిన జాతీయ గుర్తింపని కలెక్టర్ పేర్కొన్నారు. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను మరింత సమర్థవంతంగా అమలు చేసి జిల్లా ప్రతిష్ఠను మరింత ఉన్నత స్థాయికి తీసుకెళ్లేందుకు అందరూ కృషి చేయాలని కలెక్టర్ పిలుపునిచ్చారు.

# 27న జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యల పరిష్కార వేదిక నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జూలై 26 (రిపబ్లిక్ న్యూస్):**
జిల్లా ప్రజల సమస్యలను సత్వరంగా పరిష్కరించి, ప్రభుత్వ సేవలను మరింత సమర్థవంతంగా ప్రజలకు అందించాలనే లక్ష్యంతో 27వ తేదీ (సోమవారం) జిల్లా వ్యాప్తంగా “ప్రజా సమస్యల పరిష్కార వేదిక ( పి జి ఆర్ ఎస్)“ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ కార్యక్రమం జిల్లా కలెక్టరేట్‌తో పాటు అన్ని రెవెన్యూ డివిజన్ కార్యాలయాలు, మండల పరిషత్ కార్యాలయాలు, మున్సిపల్ కార్యాలయాల్లో ఒకేసారి నిర్వహించబడుతుందని తెలిపారు. ఉదయం 10.00 గంటల నుంచి ప్రజల నుంచి వినతిపత్రాలను స్వీకరించి, సంబంధిత శాఖల అధికారులు వాటి పరిష్కారానికి చర్యలు చేపడతారని పేర్కొన్నారు. ప్రజలు తమ సమస్యలకు సంబంధించిన అర్జీలను నేరుగా కార్యక్రమంలో సమర్పించవచ్చని, అలాగే ఆన్లైన్లో వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో కూడా ఫిర్యాదులు నమోదు చేసుకునే అవకాశం ఉందని కలెక్టర్ తెలిపారు. సమర్పించిన అర్జీల పరిష్కార స్థితిని అదే వెబ్‌సైట్‌లో లేదా టోల్ ఫ్రీ నంబర్ 1100 ద్వారా తెలుసుకోవచ్చని వివరించారు. అర్జీదారులు తమ సమస్యలకు సంబంధించిన వినతులను ముందుగా మండల, రెవెన్యూ డివిజన్ లేదా మున్సిపల్ స్థాయి కార్యాలయాల్లో సమర్పించి, అక్కడ పరిష్కారం కాని అంశాలను మాత్రమే జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక దృష్టికి తీసుకురావాలని సూచించారు. జిల్లా కేంద్రంలో ఉదయం 10.00 గంటలకు ప్రారంభమయ్యే ప్రజా సమస్యల పరిష్కార వేదికకు అన్ని శాఖల జిల్లా స్థాయి అధికారులు తప్పనిసరిగా హాజరై ప్రజల వినతులను స్వీకరించి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

# చేనేత ఉద్యమ పితామహుడు ప్రగడ కోటయ్య జయంతి ఘనంగా నిర్వహణ



**నంద్యాల బ్యూరో, జూలై 27 (రిపబ్లిక్ న్యూస్):**
చేనేత ఉద్యమ పితామహుడు, స్వాతంత్ర్య సమరయోధుడు, మాజీ శాసనసభ్యుడు, మాజీ రాజ్యసభ సభ్యులు దివంగత శ్రీ ప్రగడ కోటయ్య గారి జయంతిని పురస్కరించుకుని జిల్లా రెవెన్యూ అధికారి డి. రామునాయక్ అధ్యక్షతన సోమవారం ఆయన ఛాంబర్‌లో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా డీఆర్ఓ రామునాయక్ మాట్లాడుతూ, ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజాబంధు ప్రగడ కోటయ్య జయంతిని రాష్ట్ర పండుగగా అధికారికంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చేనేత కార్మికుల సంక్షేమం, సహకార సంఘాల అభివృద్ధి, పేదల అభ్యున్నతి, సాగునీటి, మురుగునీటి పారుదల సౌకర్యాల కల్పనలో శ్రీ ప్రగడ కోటయ్య గారు విశేష కృషి చేసిన మహనీయులని అన్నారు. భారత స్వాతంత్ర్య ఉద్యమంలో చురుకుగా పాల్గొని, అనంతరం ప్రజాప్రతినిధిగా ప్రజాసేవకు జీవితాన్ని అంకితం చేశారని పేర్కొన్నారు. చేనేత రంగాన్ని బలోపేతం చేయడంలో ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమని, చేనేత కార్మికుల కోసం సహకార సంఘాల ఏర్పాటుకు కృషి చేయడంతో పాటు ఏపీసీఓ వంటి సంస్థల అభివృద్ధికి పునాదులు వేసిన గొప్ప నాయకుడిగా గుర్తింపు పొందారని తెలిపారు. పేదలకు భూముల పంపిణీ, సాగునీటి సదుపాయాల విస్తరణ, విద్యాసంస్థల స్థాపన వంటి అనేక రంగాల్లో ఆయన అందించిన సేవలు భావితరాలకు స్ఫూర్తిదాయకమని అన్నారు. అనంతరం డీఆర్ఓ దివంగత శ్రీ ప్రగడ కోటయ్య గారి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకుని సమాజాభివృద్ధికి తమ వంతు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ శాఖ అధికారులు, సిబ్బంది పాల్గొని దివంగత శ్రీ ప్రగడ కోటయ్య గారికి ఘన నివాళులు అర్పించారు.

# రౌడీషీటర్లకు,నేరచరిత్ర కలిగిన వారికి కౌన్సిలింగ్

**పోలీసు అధికారులు -నేర ప్రవృత్తికి స్వస్తి పలికి సమాజంలో మంచి పౌరులుగా మెలగాలి**




**నంద్యాల క్రైం, జూలై 26, (రిపబ్లిక్ న్యూస్):** జిల్లాలో నేరనియంత్రణ, శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా జిల్లా వ్యాప్తంగా పోలీసు అధికారులు వారి పోలీస్ స్టేషన్ల పరిధిలో నివసిస్తున్న రౌడీ షీటర్లకు ,నేరచరిత్ర గలవారికి ,చెడు నడత కలిగిన వ్యక్తులకు సత్ప్రవర్తనతో జీవించాలని, నేర ప్రవృత్తికి స్వస్తి పలకాలని, చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు దూరంగా ఉండాలని కౌన్సిలింగ్ నిర్వహించారు. అనంతరం ప్రస్తుతం వారు జీవిస్తున్న విధానం, జీవనోపాధికి చేస్తున్న వృత్తులపై ఆరా తీశారు.అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యకలాపాలలో పాల్గొన్న రాదని మీపై నిరంతరం నిఘా ఉంటుందని,పోలీసుల మాటలను వినకుండా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే పీడీ యాక్ట్, బైండోవర్ కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ అధికారులు హెచ్చరించారు.

printed and published by B.Nagendra on behalf of m/s bojja publications # 14-73, Nelliveedhi, Nandyal District, Nadyal printed at Shop No:26, Sri Nidhi Tiffen Centere Opp, Srinivasa Complex, Nandyal (Dist) AP. pin-code - 518501. EDITOR: BOJJANAGENDRA, RNI No: RNI No:/2023/87888 Phone No: +91 99488 14188, Email id: prajarepublic144@gmail.com

# రమణీయంగా శ్రీ ప్రహ్లాద రాయల రజత రథోత్సవం

### భక్తులతో కిక్కిరిసిన శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం

**మంత్రాలయం, జూలై 26, (ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**
పవిత్ర తుంగభద్ర నది తీరాన వెలసిన ప్రసిద్ధ ఆధ్యాత్మిక పుణ్యక్షేత్రం మంత్రాలయం శ్రీ రాఘవేంద్ర స్వామి మఠం ఆదివారం భక్తులతో కిక్కిరిసిపోయింది. సెలవు దినం కావడంతో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాలతో పాటు కర్ణాటక, తెలంగాణ రాష్ట్రాల నుంచి వేలాది మంది భక్తులు తరలివచ్చి శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనంలో ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందారు.వేకువజామున నుంచే అర్చకులు శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనానికి నిర్మాల్య విసర్జన, జలాభిషేకం, క్షీరాభిషేకం తదితర విశేష పూజలను నిర్వహించారు. అనంతరం మూల బృందావనాన్ని రంగురంగుల పుష్పాలు, బంగారు హారాలు, సువర్ణ కవచంతో అత్యంత వైభవంగా అలంకరించారు.వివిధ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం



సాయంత్రం శ్రీ మఠం ప్రాకారంలో శ్రీ ప్రహ్లాద రాయల రజత రథోత్సవాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఉత్సవమూర్తి శ్రీ ప్రహ్లాద రాయలను రజత అంబారీ, కొయ్య రథం, వెండి రథం, బంగారు రథం, నవరత్న రథాలపై ఆశీనులను చేసి భజన బృందాలు, మంగళ వాయిద్యాలు, వేదఘోషలు, భక్తుల గోవింద నామస్మరణల మధ్య వైభవంగా ఊరేగించారు.రజత, బంగారు రథాలపై శ్రీ ప్రహ్లాద రాయల దర్శనం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. అనంతరం ఉత్సవమూర్తిని పల్లకిలో ఊరేగించి ఊంజల మండపంలో సంప్రదాయబద్ధంగా ఊంజల సేవను నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ మఠం పీఆర్వో ఐ.పీ. నరసింహమూర్తి, ధార్మిక అధికారి శ్రీపతి స్వామి, అసిస్టెంట్ పీఆర్వోలు హొన్నళ్లి వ్యాసరాజ్ ఆచార్, రాఘవేంద్ర, అర్చకులు వేదవ్యాస, గురుస్వామి, నరసింహస్వామి, గేట్ ప్రహ్లాద్, పాలీ స్వామి, సెక్యూరిటీ సూపర్వైజర్లు తదితరులు పాల్గొన్నారు. వేలాది మంది భక్తులు రథోత్సవాన్ని తిలకించి ఆధ్యాత్మిక ఆనందాన్ని పొందారు.

# తెర్నేకల్లో ఉచిత కంటి వైద్య శిబిరానికి విశేష స్పందన

### సుమారు 200 మందికి కంటి పరీక్షలు - 80 మందికి ఆరోగ్యశ్రీ కింద ఉచిత శస్త్రచికిత్సకు ఎంపిక:-మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్

**దేవనకొండ, జూలై 26( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
దేవనకొండ మండలంలోని తెర్నేకల్ గ్రామంలో మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ ఆధ్వర్యంలో, ఆర్కే కంటి ఆసుపత్రిసహకారంతో ఆదివారం నిర్వహించిన ఉచిత కంటి వైద్య శిబిరానికి గ్రామ ప్రజల నుంచి విశేష స్పందన లభించింది.గ్రామ ప్రజలకు నాణ్యమైన కంటి వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ఈ శిబిరంలో చిన్నారుల నుంచి వృద్ధుల వరకు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. శిబిరంలో సుమారు 200 మంది కంటి పరీక్షలు చేయించుకుని వైద్యుల సలహాలు పొందారు.
కంటి సమస్యలతో బాధపడుతున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా పంపిణీ చేశారు.పరీక్షల అనంతరం కంటి శస్త్రచికిత్స అవసరమైన 80మందిని ఆరోగ్యశ్రీ పథకం కింద ఉచిత శస్త్రచికిత్స కోసం ఎంపిక చేశారు.ఎంపికైన వారిని ప్రత్యేక వాహనాల ద్వారా ఆసుపత్రికి తరలించి చికిత్స అందించనున్నట్లు



నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా ప్రజలు ఇలాంటి సేవా కార్యక్రమాలు గ్రామీణ ప్రాంతాలకు ఎంతో ఉపయోగపడుతున్నాయని అభిప్రాయపడ్డారు.పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడం ఎంతో గొప్ప సేవ అని గ్రామ పెద్దలు కొనియాడారు.శిబిరంలో ప్రముఖ నేత్ర వైద్య నిపుణుడు డాక్టర్ హేమంత్ కుమార్ వైద్య పరీక్షలు నిర్వహించి అవసరమైన సూచనలు అందించారు.కంటి ఆరోగ్యంపై అవగాహన కల్పిస్తూ, సమస్యలను నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని ఆయన సూచించారు.ఈ సేవా కార్యక్రమాన్ని విజయవంతం చేసిన మాజీ సర్పంచ్ మొగతాల్ అరుణ్ కుమార్ను గ్రామ ప్రజలు అభినందించారు.ప్రజాప్రతినిధులు, వైద్య సిబ్బంది, గ్రామ పెద్దలు, స్వచ్ఛంద కార్యకర్తలు కార్యక్రమంలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.ఉచిత వైద్య శిబిరం గ్రామ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా నిలవడంతో ఇలాంటి కార్యక్రమాలు మరిన్ని నిర్వహించాలని స్థానికులు కోరారు.ప్రజారోగ్య పరిరక్షణలో ఇలాంటి సేవా కార్యక్రమాలు ఆదర్శప్రాయంగా నిలుస్తాయని పలువురు అభిప్రాయపడ్డారు.

# మత్తు జీవితాన్ని చిత్తు చేస్తుంది..

### యువత చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలి: దేవనకొండ సీఐ వేణుగోపాల్

### "ఒక్కసారి మత్తుకు బానిసైతే భవిష్యత్తు అంధకారమే.. సమాజ సేవతో ఆదర్శంగా నిలవండి" సీఐ వేణుగోపాల్

**దేవనకొండ, జూలై 26( ప్రజా రిపబ్లిక్ న్యూస్):-**
మత్తు పదార్థాలకు అలవాటు పడితే జీవితమే నాశనమవుతుందని, యువత తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని దేవనకొండ మండల సీఐ వేణుగోపాల్ సూచించారు.దేవనకొండ పోలీస్ స్టేషన్లో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ యువతకు పలు కీలక సూచనలు చేశారు.యువత దేశ భవిష్యత్తుకు బలమైన పునాది అని పేర్కొన్న ఆయన, చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని పిలుపునిచ్చారు.ఒక్కసారి మత్తుకు బానిసైతే ఆ వ్యసనం నుంచి బయటపడటం చాలా కష్టమని హెచ్చరించారు.మత్తు పదార్థాలు ఆరోగ్యాన్ని మాత్రమే కాకుండా కుటుంబాలను కూడా చిన్నాభిన్నం చేస్తాయని అన్నారు.వ్యసనాల కారణంగా అనేక మంది యువకులు తమ చదువులు, ఉద్యోగాలు, జీవిత లక్ష్యాలను కోల్పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.మత్తు కోసం కొందరు దొంగతనాలు, దాడులు వంటి నేరాలకు కూడా పాల్పడే పరిస్థితులు ఏర్పడుతున్నాయని తెలిపారు.అందుకే మత్తు పదార్థాలకు పూర్తిగా దూరంగా ఉండాలని సూచించారు.చెడు స్నేహాలకు బదులుగా మంచి స్నేహాలను పెంపొందించుకోవాలని యువతకు సూచించారు. తల్లిదండ్రుల ఆశయాలను నెరవేర్చే విధంగా బాధ్యతాయుతంగా జీవించాలని



కోరారు.సమాజంలో మంచి పౌరులుగా ఎదగడం ప్రతి యువకుడి బాధ్యత అని అన్నారు.
చదువు, క్రీడలు, ఉపాధి, సేవా కార్యక్రమాలపై దృష్టి సారించాలని సూచించారు.యువశక్తి సక్రమ దిశలో పయనిస్తే దేశాభివృద్ధికి గొప్ప బలం అవుతుందని పేర్కొన్నారు.సమాజ సేవలో పాల్గొనడం ద్వారా నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని చెప్పారు.చట్టాలను గౌరవిస్తూ శాంతియుత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని సూచించారు.
మత్తు పదార్థాలను విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.
అలాంటి సమాచారం తెలిసిన వెంటనే పోలీసులకు తెలియజేయాలని ప్రజలను కోరారు.మత్తు రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.పిల్లలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని, వారి స్నేహాలు, అలవాట్లను గమనించాలని సూచించారు.ఉపాధ్యాయులు కూడా విద్యార్థుల్లో మంచి విలువలు పెంపొందించేలా కృషి చేయాలని అన్నారు.యువత తమ జీవితాన్ని ఉన్నత లక్ష్యాల వైపు మలుచుకోవాలని ఆకాంక్షించారు.
ఆరోగ్యవంతమైన జీవనశైలి, క్రమ శిక్షణ,మంచి ఆలోచనలు విజయానికి పునాదులని పేర్కొన్నారు.మత్తు వ్యసనాలకు దూరంగా ఉంటేనే కుటుంబం, సమాజం, దేశం అభివృద్ధి చెందుతుందని అన్నారు.
ప్రతి యువకుడు సమాజానికి ఆదర్శంగా నిలిచేలా ముందుకు సాగాలని సీఐ వేణుగోపాల్ పిలుపునిచ్చారు.మత్తు రహిత సమాజ నిర్మాణంలో ప్రజల సహకారం ఎంతో అవసరమని పేర్కొంటూ, యువత తమ బంగారు భవిష్యత్తును కాపాడుకోవాలని ఆయన మరోసారి విజ్ఞప్తి చేశారు.

# వైఎస్సార్సీపీ ఐటీ విభాగం రాష్ట్ర సెక్రటరీగా కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి నియామకం

### కాటసాని నాయకత్వానికి కృతజ్ఞతలు

**ఓర్వకల్లు ప్రతినిధి, జులై 26(రిపబ్లిక్ న్యూస్)**
ఓర్వకల్లు గ్రామానికి చెందిన కాశిరెడ్డి విష్ణువర్ధన్ రెడ్డి గారు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఐటీ విభాగం రాష్ట్ర సెక్రటరీగా నియమితులైన సందర్భంగా, వైఎస్సార్సీపీ నంద్యాల జిల్లా అధ్యక్షులు, పాణ్యం మాజీ ఎమ్మెల్యే కాటసాని రామభూపాల్ రెడ్డి ని, వైఎస్సార్సీపీ యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు కాటసాని శివ నరసింహారెడ్డి ని ఆదివారం రోజుమర్యాదపూర్వకంగా కలిసి పూలమాలతో ఘనంగా సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.పార్టీ తనపై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ వైఎస్సార్ ఆశయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు, పార్టీ సిద్ధాంతాలను డిజిటల్ వేదికల ద్వారా మరింత బలోపేతం చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. పార్టీ బలోపేతమే లక్ష్యంగా ప్రతి కార్యకర్తతో సమన్వయం చేసుకుంటూ ముందుకు



సాగుతానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో కర్నూలు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ మీదివేముల ప్రభాకర్ రెడ్డి, డి శంకర్ రెడ్డి , పాణ్యం నియోజకవర్గ ఐటి విభాగం అధ్యక్షుడు శివకృష్ణారెడ్డి,గౌరి శివకృష్ణారెడ్డి, కే స్వామి రెడ్డి, టీ పురుషోత్తం రెడ్డి, టి కృష్ణారెడ్డి, సి నాగలింగేశ్వర్ రెడ్డి, జి గోవింద రెడ్డి, ఉస్మాన్ భాష, యోగేశ్వర్ రెడ్డి, అబ్రహం, జల్ల ప్రవీణ్ , చంద్రా రెడ్డి, బషీర్, కోటేశ్వర్ రెడ్డి, అల్ల స్వామి, మంజూరు, సి రాజమోహన్ రెడ్డి, జెల్ల కృష్ణ, కృపయ్య , గోపాల్ రెడ్డి , ఎల్లప్ప , స్వాములు గారు,హరికృష్ణ , రాజు, రాజేష్, శివ శంకర్ రెడ్డి గారు, రొక్కం సుధాకర్ , భాస్కర్ రెడ్డి, నారాయణ రెడ్డి , రాజేందర్ రెడ్డి , అనిల్ రెడ్డి , ఆర్కె రెడ్డి ,శ్రీనివాస్ రెడ్డి, అయ్యప్ప రెడ్డి, క్రిస్టోఫర్ , కాజా , సాగర్, మరియు ఓర్వకల్లు మండల నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సంగారెడ్డిలో రిజర్వేషన్ డే రిజర్వేషన్ల పితామహుడు ఛత్రపతి సాహు మహారాజ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జులై 26( ప్రజా రిపబ్లిక్ న్యూస్ )**రిజర్వేషన్ డే సందర్భంగా రాష్ట్ర కమిటీ ఆదేశాల మేరకు సంగారెడ్డి జిల్లాలో బహుజన సమాజ్ పార్టీ ఆధ్వర్యంలో రిజర్వేషన్ డే ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా మెదక్ పార్లమెంట్ ఇంచార్జ్ దప్పు ప్రేమ్ కుమార్ విచ్చేయడం జరిగింది, ఈ సమావేశానికి సభ అధ్యక్షతన సంగారెడ్డి జిల్లా అధ్యక్షులు సతీష్ గొల్ల గారి ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ఈ సమావేశానికి జిల్లా నాయకులు జిల్లా ప్రధాన కార్యదర్శి అశోక్ గారు జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సుధీర్ గారు కృష్ణ గారు పటాన్చెరు అసెంబ్లీ ఇన్చార్జ్ బోడపట్ల నర్సింగ్ రావు గారు వివిధ అసెంబ్లీ అధ్యక్షులు గంగిరె శ్రీధర్ గారు, మ్యాథరి సతీష్ గారు అసెంబ్లీ నాయకులు జార్జి గారు తదితరులు పాల్గొని విజయవంతం చేయడం

# తల్లికి వందనానికి మరో అవకాశం కలిపించిన కూటమి ప్రభుత్వం

### ఆగస్టు 3 వరకు ఫిర్యాదుల స్వీకరణ -అర్హత కోల్పోయిన వారి నుంచి అభ్యంతరాలు

### రెండో విడతలో 30న తల్లుల ఖాతాలో నిధుల జమ

**ఓర్వకల్లు ప్రతినిధి, జూలై 26(రిపబ్లిక్ న్యూస్)**
కూటమి ప్రభుత్వం,తల్లికి వందనం పథకంలో అర్హులైనా ఆర్థిక సాయం అందని విద్యార్థుల తల్లిదండ్రులకురాష్ట్ర ప్రభుత్వం మరో అవకాశం కల్పించింది. అర్హులు, అనర్హుల జాబితాలను స్వర్ణ గ్రామ, వార్డు కార్యాలయాల్లో ప్రదర్శిస్తున్నారు.లబ్ధిదారుల నుంచి ఆగస్టు 3 వరకు అభ్యంతరాలు, ఫిర్యాదులు స్వీకరించనున్నారు. అందిన ఫిర్యాదులను ఆగస్టు 4 నుంచి 10 వరకు పరిశీలించి, అదనపు అర్హుల జాబితాను అధికారులు సిద్ధం చేయనున్నారు. మొదటి విడతలో ఆర్థిక సాయం అందని వారు, అర్హత ఉన్నప్పటికీ జాబితాలో పేరు లేనివారు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. కొత్తగా అర్హులుగా గుర్తించిన విద్యా ర్థులతో పాటు ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్లో తాజాగా చేరిన విద్యా ర్థుల జాబి తాలను ఆగస్టు 30న విడుదల చేయనున్నారు. అదే రోజు అర్హు లైన లబ్ధిదారుల ఖాతాల్లో ఆర్థిక సాయం జమ చేయనున్నట్లు ప్రభుత్వం వెల్లడించింది. ఒకటో తరగతి, జూనియర్ ఇంటర్లో కొత్తగా చేరే విద్యార్థుల ప్రవేశాలకు ఆగస్టు 25 వరకు గడువు నిర్ణయించారు. ఆ లోపు ప్రవేశాలు పూర్తి చేసుకున్న వారు అవసరమైన పత్రాలతో సంబంధిత స్వర్ణ కార్యాలయాలను సంప్రదించాలని అధికారులు సూచించారు.

# కర్నూలులో బ్యాడ్మింటన్ అకాడమీ సమీపంలో కాల్పుల కలకలం

**కర్నూలు జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :**
నగరంలో ఆదివారం చోటుచేసుకున్న కాల్పుల ఘటన తీవ్ర కలకలం రేపింది. నగరంలోని వీఆర్ఎన్ బ్యాడ్మింటన్ అకాడమీ సమీపంలో కారులో వచ్చిన ఇద్దరు ఆగంతకులు గాల్లోకి కాల్పులు జరిపారు. ఒక్కసారిగా తుపాకీ శబ్దాలు వినిపించడంతో స్థానిక ప్రజలు తీవ్ర భయాందోళనలకు గురయ్యారు.వివరాల్లోకి వెళితే, కారులో వచ్చిన ఇద్దరు గుర్తుతెలియని వ్యక్తులు



అకాడమీ వద్దకు చేరుకుని గాల్లోకి కాల్పులు జరిపారు. ఆ శబ్దాలకు స్థానికులు కేకలు వేయడంతో, దుండగులు వెంటనే తమ కారులో అక్కడి నుంచి వేగంగా పరారయ్యారు. ఈ ఘటనతో ఆ ప్రాంతంలో కొంతసేపు ఉద్రిక్త వాతావరణం నెలకొంది.సమాచారం అందుకున్న పోలీసులు తక్షణమే ఘటనాస్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. అసలు కాల్పులు ఎందుకు జరిపారు, దీని వెనుక ఉన్నవారెవరు అనే కోణంలో దర్యాప్తు చేపట్టారు. నిందితులను గుర్తించేందుకు పోలీసులు సమీపంలోని సీసీటీవీ ఫుటేజీలను క్షుణ్ణంగా పరిశీలిస్తున్నారు. నిందితుల ఆచూకీ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు. ఈ ఘటనకు సంబంధించిన పూర్తి వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది.

# విదేశీ ఉద్యోగాల పేరుతో చీటింగ్

### : విజయవాడ దంపతులపై హైదరాబాద్లో కేసు

**హైదరాబాద్ జూలై 26 (రిపబ్లిక్ న్యూస్) :**
విదేశాల్లో ఉద్యోగాలు ఇప్పిస్తామంటూ నిరుద్యోగుల నుంచి లక్షలాది రూపాయలు వసూలు చేసి మోసగించిన విజయవాడకు చెందిన దంపతులపై హైదరాబాద్లో కేసు నమోదైంది. సౌజన్య, శ్రీనివాస్ అనే ఈ జంట బేగంపేటలో 'ఫ్లయింగ్ బోర్డర్ కన్సల్టెన్సీ' పేరుతో సంస్థను నడుపుతూ ఈ మోసాలకు పాల్పడినట్లు పలువురు బాధితులు ఆరోపిస్తున్నారు.




బాధితుల కథనం ప్రకారం, ఈ దంపతులు విదేశాల్లో మంచి ఉద్యోగాలు ఇప్పిస్తామని నమ్మబలికి ఒక్కొక్కరి నుంచి రూ.4 లక్షల నుంచి రూ.14 లక్షల వరకు వసూలు చేశారు. నెలలు గడుస్తున్నా ఉద్యోగాలు ఇప్పించకపోగా, కట్టిన డబ్బులు కూడా తిరిగి ఇవ్వలేదని బాధితులు హైదరాబాద్ సెంట్రల్ క్రైమ్ స్టేషన్ (జజూ) పోలీసులకు ఫిర్యాదు చేశారు. వీరి మోసం వల్ల తెలంగాణ వ్యాప్తంగా సుమారు 2,000 మంది ప్రభావితమై ఉండొచ్చని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు.
ఇదే జంటపై గతవారమే విజయవాడలో ఇలాంటి మోసం కేసులోనే అరెస్ట్ అయ్యారని, బెయిల్పై బయటకు వచ్చిన తర్వాత కూడా మళ్లీ మోసాలు కొనసాగిస్తున్నారని బాధితులు పోలీసుల దృష్టికి తీసుకెళ్లారు. ఈ ఫిర్యాదు ఆధారంగా సీసీఎస్ పోలీసులు భారతీయ న్యాయ సంహిత (బీఎన్ఎస్) సెక్షన్ 318 కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.విజయవాడ సైబర్క్రైమ్ పోలీసుల దర్యాప్తులో ఈ దంపతుల మోసం భారీ స్థాయిలో ఉన్నట్లు తేలింది. యూకే, అమెరికా, ఆస్ట్రేలియా, యూరప్ దేశాల్లో నైపుణ్యం ఉన్న, లేని ఉద్యోగాల పేరుతో దాదాపు 750 మంది నిరుద్యోగుల నుంచి సుమారు రూ.11.46 కోట్ల నుంచి రూ.12 కోట్ల వరకు వసూలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. కొంతకాలం పరారీలో ఉన్న వీరిని హైదరాబాద్లో అదుపులోకి తీసుకుని 14 రోజుల జ్యుడీషియల్ కస్టడీకి తరలించారు.
వసూలు చేసిన డబ్బులో కొంత భాగాన్ని ఈ దంపతులు రియల్ ఎస్టేట్ రంగంలోకి మళ్లించినట్లు దర్యాప్తులో వెల్లడైంది. 2024-2026 మధ్య కంకిపాడులో రూ.1.42 కోట్ల విలువైన మూడు ప్లాట్లను కొనుగోలు చేసినట్లు పోలీసులు గుర్తించారు. అంతేకాకుండా, విదేశీ నియామకాలకు అవసరమైన విదేశాంగ శాఖ లైసెన్సు కూడా ఈ కన్సల్టెన్సీకి లేదని బాధితులు ముందునుంచే ఆరోపిస్తున్నారు. ఈ మోసం వెనుక ఇంకా ఎవరైనా ఉన్నారా, డబ్బును ఇంకా ఎక్కడెక్కడ పెట్టుబడులు పెట్టారు అనే కోణంలో రెండు నగరాల పోలీసులు దర్యాప్తును ముమ్మరం చేశారు.